




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ప్రకాశం బాపట్ల

మంగళవారం 15 జులై 2025 పేజీలు 8








# టిడిపికి దర్శి కంచుకోటగా మారాలి

**దర్శి ప్రాంత అభివృద్ధి మా బాధ్యత - ప్రభుత్వ పరంగా సహాయ సహకారాలు అందిస్తాం - కూటమి సుపరిపాలనలో అన్ని ప్రాంతాలు ప్రగతి పథం**

**జగన్ పాలనలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం - విద్యుత్ వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం - రైతులకు తొమ్మిది గంటలు నాణ్యమైన విద్యుత్ సరఫరా**

**రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్ - కల్లూరులో రూ.3.80 కోట్ల వ్యయంతో 33/11 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్‌కు శంకుస్థాపన**

**రూ.2.30 కోట్లతో కురిచేడు - దేకనకొండ, మర్లపాలెం రోడ్డుకు శంకుస్థాపన - దర్శి అభివృద్ధికి సహకారం అందిస్తాం: మంత్రి డా. స్వామి**

**దర్శి ప్రాంత అభివృద్ధికి గొట్టిపాటి కుటుంబం నిరంతర కృషి: ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ**

కురిచేడు, మేజర్‌న్యూస్ : రైతులకు పగటిపూట నిరంతరాయంగా తొమ్మిది గంటలపాటు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ చెప్పారు. కురిచేడు మండలం కల్లూరు గ్రామంలో 90 సెంట్ల విస్తీర్ణంలో రూ.3.80 కోట్ల ఖర్చుతో నిర్మిస్తున్న 33/11 కె.వి. విద్యుత్ సబ్ స్టేషన్ కు రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్







డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి, రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి రవికుమార్ మాట్లాడుతూ 5 నెలల్లోనే ఈ స్టేషన్‌ను పూర్తిచేసి కల్లూరు, కొత్త కల్లూరు, పశ్చిమ నాయుడుపాలెం, కాశీపురం ప్రాంతాల రైతులకు లో వోల్టేజీ లేకుండా నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా మిగతా 5లో



## మీ నమ్మకాన్ని నిలబెట్టుకుంటా..

**రాబోయే రోజుల్లో ఒంగోలును అద్భుతంగా తీర్చిదిద్దుతాం**

**ఏడాది పాలనలోనే నగర అభివృద్ధి పరుగులు**

**28, 29 డివిజన్లలో 'సుపరిపాలనలో తొలి అడుగు'లో ఎమ్మెల్యే దామచర్ల పర్యటన**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : మీ నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పరిపాలన సాగిస్తానని ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ నగర ప్రజలు హామీ ఇస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం ఒంగోలు నగరంలో నిర్విరామంగా కొనసాగుతోంది. సోమవారం నగరంలోని 28, 29 డివిజన్లలో ఎమ్మెల్యే దామచర్ల ఇంటింటికి పర్యటించారు. ఏడాది పాలనపై ముద్రించిన కరపత్రాలను అందజేసి వివరించారు. రాబోయే రోజుల్లో అభివృద్ధిలో ఒంగోలు రూపురేఖలు మారుస్తానని అన్నారు. నగర అభివృద్ధిలో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, డివిజన్ నాయకులు, కాలనీవాసులు, మహిళలు పాల్గొన్నారు.

## ప్రజలకు విద్యుత్తు సమస్య రానివ్వం

**లోవోల్టేజ్ సమస్య రాకుండా న్యాణమైన విద్యుత్ సరఫరాకు చర్యలు**

**సౌర విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించేలా 'పిఎం సూర్యఘర్' పథకం**

**33/11 కె.వి విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణ శంకుస్థాపనలో మంత్రులు గొట్టిపాటి, డా. స్వామి, ఎమ్మెల్యేలు ఉగ్ర, కందుల**

కనిగిరి, మేజర్‌న్యూస్: ప్రజల అవసరాలకు తగినట్లుగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేలా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ చెప్పారు. కనిగిరిలో 70 సెంట్ల విస్తీర్ణంలో రూ 3.80 కోట్ల వ్యయంతో 33/11 కె.వి. విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి సోమవారం రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి, స్థానిక శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డితో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి రవికుమార్ మాట్లాడుతూ నాలుగైదు నెలల్లోనే ఈ స్టేషన్ నిర్మాణాన్ని పూర్తి చేస్తామని చెప్పారు. దీనివలన కనిగిరి పట్టణంతో పాటు పునుగోడు పారిశ్రామిక ప్రాంతంలో లో వోల్టేజి సమస్య పరిష్కారం అవుతుందన్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఇప్పటి వరకూ 12 సబ్ స్టేషన్లను మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రజలపై ఎలాంటి అదనపు భారం మిగతా 5లో









## స్కూటీ ఎక్కిన మంత్రి స్వామి

**ఎస్సీ హాస్టల్‌లో ఆకస్మిక తనిఖీ**

**విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా**

పొదిలి, మేజర్‌న్యూస్: పట్టణంలోని ఎస్సీ బాలిక, బీసీ బాలుర హాస్టల్స్‌ను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల శ్రీబాల వీరాంజనేయస్వామి ఆకస్మికంగా తనిఖీ చేశారు. సాదారణ వ్యక్తిలా ఎస్సీ హాస్టల్ వద్ద నుంచి బీసీ హాస్టల్ వరకు స్కూటిపై ప్రయాణించారు. విద్యార్దులకు అందిస్తున్న భోజన, వసతులను, టాయిలెట్స్‌ను పరిశీలించారు. విద్యార్థులతో కొద్దిసేపు ముచ్చటించి వార్డెన్స్‌కు తగిన సూచనలు ఇచ్చారు. విద్యార్దులకు అందుతున్న మెను, సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

# ఏడాది పాలనలో ప్రగతిని సాధించాం: ఎమ్మెల్యే మాలకొండయ్య

చీరాల, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వ ఏడాది పాలనను పురస్కరించుకుని చీరాల మున్సిపాలిటీలో నాలుగో వార్డులోని పేరాల మసీద్ సెంటర్ నుండి జక్కా వారి స్ట్రీట్ వరకు నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య పాల్గొని ఇంటింటికి తిరిగి ప్రజల కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు.



అనంతరం ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసిపి పాలనలో సీఎం జగన్ రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టివేశాడని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తూ గాడిలో పెట్టారని చెప్పారు. ప్రజా ప్రభుత్వానికి ప్రజలందరూ మద్దతుగా నిలబడాలని కోరారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్దన్, మున్సిపల్ కమిషనర్ రషీద్, కూటమి నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లు, వార్డు ప్రజలు, అధికారులు పాల్గొన్నారు.



## సాగునీరు విడుదల చేసిన: జడ్పిటిసి సభ్యులు నర్రా

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య తెలియజేశారు. సోమవారం నిజాం పట్నం పంచాయతీ పసుమర్తి వారిపాలెం లాకులు వద్ద గుడ్ వాటర్ ఛానల్ కు ఆయన కొబ్బరికాయ కొట్టి పంట పొలాలకు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల కోసం సకాలంలో సాగునీరు విడుదల చేసింది అన్నారు. అధికారులు కాలువ చివరి భూములకు కూడా నీరందేరా చూడాలని ఆయన ఆదేశించారు. కాలువ నీటికి తోడు వాయుదేవుడు కరుణించి రైతులు సకాలంలో పంటలు వేసి దిగుబడలు వచ్చేలా దేవుడు చల్లగా చూడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డిసి మునాఫ్, సాగు నీటి సంఘం అధ్యక్షుడు నక్కల పౌల్ రాజు, బీసీ సంక్షేమ సంఘం బాపట్ల జిల్లా అధ్యక్షుడు పచ్చపట్ల గంగరాజు, సహకార పరపతి సంఘం డైరెక్టర్ కేసన మోహన్ రావు, ఇరిగేషన్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## పిల్లలకు ఉపకరణములు పంపిణీ



కొల్లూరు, మేజర్‌న్యూస్: ప్రత్యేక అవసరములు గల విద్యార్థులకు వివిధ ఉపకరణములను పంపిణీ చేసినట్లు భవిత కేంద్రం ప్రధానోపాధ్యాయులు విప్పర్ల ఉమాదేవి తెలిపారు. సోమవారం కొల్లూరు గౌడపాలెం పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి వి.జ్యోతి పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్క బడి ఈడు పిల్లలు బడిలో ఉండాలని అన్నారు. పిల్లలకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించాలన్నారు. ప్రధానోపాధ్యాయులు ఉమాదేవి మాట్లాడుతూ ప్రతి తల్లిదండ్రులు సమయపాలనను అనుసరించి 70 శాతం హాజరు ద్వారా పిల్లల భవిష్యత్తుకు అవసరమైన క్రమశిక్షణ అలవాటు చేసే విధంగా కృషి చేయాలన్నారు. అనంతరం పిల్లలకు 3 బ్యాటరీలతో నడిచే ట్రై సైకిల్, 2 వీల్ చైర్లు, 1 వాకరు, 1 రోలేటరు, 1బ్రెయిలీ కిట్, 4హియరింగ్ ఎయిడ్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఉపాధ్యాయులు తూమాటి ధనరాజ్, అంతోనమ్మ, పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు అల్గొన్నారు.

## అంగన్వాడి విభాగ అధ్యక్షులుగా పద్మావతి

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామానికి చెందిన కౌతరపు పద్మావతి అంగన్వాడీ విభాగం అధ్యక్షుగా నియ మితుల య్యారు. మాజీ ముఖ్య మంత్రి ఉత్తరువుల మీద వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సమన్వయకర్త



వరికూటి అశోక్ బాబు సూచనల మేరకు భట్టిప్రోలు గ్రామ నివాసి ఎంపీటీసీ కౌతరపు పద్మావతి కి భట్టిప్రోలు మండల అంగన్వాడి విభాగ అధ్యక్షులుగా పదవి ఇచ్చినందుకు ఆమెని వారి నివాసములో శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి, వైస్ ఎంపీపీ కౌతరపు పిచ్చియ్య శాస్త్రి,మండల కోఆప్షన్ సభ్యులు ఎస్ నబి ఎంపీటీసీలు గద్దె సుశీల,నన్నేపాముల చంటి,వైఎస్ఆర్సిపి నాయకులు నాగమల్లేశ్వ రరావు,సొంటి కామేశ్వరరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయురాలు తీరుపై సబ్ కలెక్టర్ ఆగ్రహం

మార్కాపురం, మేజర్ న్యూస్: విద్యా కమిటీ చైర్మన్ పటాన్ నాగుర్ ఖాన్ చేసిన ఆరోపణలకు స్పందించిన అధికారులు, సబ్ కలెక్టర్ వెంకట్ త్రివి నాథ్, తాసిల్దార్ చిరంజీవి పాఠ



శాలలను తనిఖీ చేపట్టారు. మార్కాపురం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులపై విద్య కమిటీ చైర్మన్ చేసిన అవినీతి ఆరోపణల నిమిత్తం, వెంటనే స్పందించిన అధికారులు, అవినీతి విచారణలో భాగంగా తనిఖీ చేస్తున్న సబ్ కలెక్టర్, తహసిల్దార్, విద్యాశాఖ అధికారులు పాఠశాలకు చేరుకొని హెచ్ఎం శ్రీదేవి అవినీతిపై విచారిస్తున్నారు.

## ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి: డాక్టర్ రాధాదేవి

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మహిళలు ఆరోగ్య సమస్యల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని డాక్టర్ రాధాదేవి పేర్కొన్నారు. మండల కేంద్రమైన సంతనూతల పాడులోని సుందరయ్య విజ్ఞాన్ కేంద్రం నందు ఐద్వా ఆద్వర్యంలో నిర్వహిస్తున్న మహిళల కుట్టు శిక్షణ కేంద్రానికి సోమవారం ఆమె విచ్చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రాధాదేవి మాట్లాడుతూ మహిళలు ఆరోగ్య విషయంలో శ్రద్ధ వహించాలని అన్నారు. పోషక విలువలు కలిగిన బెల్లం, వేరుశనగ పప్పులు, కొబ్బరి లాంటి తక్కువ ఖర్చు కలిగిన పోషక విలువలు ఎక్కువ ఉన్న ఆహారాన్ని తీసుకోవాలి అని అన్నారు. మహి ళలు ధైర్యవంతులుగా ఉండాలని ఆమె అన్నారు. పిల్లలకు మంచి ఆహారాన్ని అందించాలని మంచి అలవాట్లు నేర్పాలని చెప్పారు. ఐద్వా జిల్లా కార్యదర్శి కె.రమాదేవి మాట్లాడుతూ మహిళలకు వివిధ రకాలైన సేవా కార్యక్ర మాలను ఐద్వా ఆధ్వర్యంలో





జిల్లాలో నిర్వహిస్తున్నామని అందులో భాగంగానే సంతనూతలపాడు మండల కేంద్రంలో కుట్టు శిక్షణ కార్యక్రమం మహిళలకు నేర్పిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా కుట్టు శిక్షణ నేర్చుకుంటున్న మహిళలకు ఐద్వా ఆధ్వర్యంలో పోషక విలువలు కలిగిన ప్రోటీన్ కలిగిన మందులను మహిళలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఐద్వా మండల కార్యదర్శి ఎన్.మాలతి మాట్లాడుతూ మహిళలు చక్కగా మిషన్ నేర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టైలరింగ్ టీచర్ సిహెచ్ అనురాధ పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు అందని జీతాలు: సిపిఐ

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: గ్రామీణ వ్యవస్థ పట్టుగా ఉంటే అన్ని రంగాల్లో అభివృద్ధి కనిపిస్తుంది. దేశానికి పల్లెలే పట్టుకొమ్మలు అంటూ చెబుతుంటే.. వినడానికి సొంపుగానే ఉన్నది. నాడు గాంధీజీ కలలుగన్నట్లుగా పచ్చగా కనిపించిన



పల్లెలు మళ్లీ వెనక్కి వెళుతున్నాయి. సరికదా.. గ్రామాల్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు సైతం జీతాలు ఇచ్చుకోలేని దుస్థితి రావడం కొసమెరుపు. పుల్లలచెరువు గ్రామ పంచాయతీలో నిరంతరం పారిశుధ్యం పనులు చేసే కార్మికులకు నెలనెల జీతాలు ఇవ్వకపోగా అధికారుల నిర్లక్ష్యం కారణంగా కూటికి కూడా వారు పస్తులుండే దౌర్భాగ్య పరిస్థితి వచ్చిందని సిపిఐ నాయకులు చెన్నయ్య, గురునాథం మండిపడ్డారు. సోమవారం వారు తమ జీతాలు వెంటనే చెల్లించాలని మండల పరిషత్ కార్యాలయం ఎదుట నిరసన తెలిజేశారు. కరోనా కష్టకాలంలో సైతం పారిశుధ్యకార్మికులు తమప్రాణాలను సైతం లెక్కచేయకుండా పారిశుధ్య పనులు నిర్వహించారని తెలిపారు. అలాంటి వారికి 25నెలలుగా జీతాలు ఇవ్వకపోవడం దారుణమన్నారు. చెత్త మీద పన్ను వేస్తారు కానీ వాటిని శుభ్రం చేసే కార్మికులకు మాత్రం జీతాలు ఇవ్వకపోవడం ఎంటన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి పారిశుధ్య కార్మికులకు వెంటనే జీతాలు చెల్లించాలని డిమాండు చేశారు.

## ఐఆర్ ప్రకటించి పిఆర్‌సి కమిటి వేయాలి

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం, ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇప్పటికీ సంవత్సరం దాటిన ఉద్యోగులకు పిఆర్ సి కమిటీ వేస్తానని ఎన్నికల ముందు వాగ్దానం చేసింది ప్రభుత్వం ఇంతవరకు ప్రకటించకపోవడం పట్ల ఉద్యోగులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని ఎస్టియు జిల్లా అధ్యక్షుడు ఎర్రయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



తర్లుపాడు మండలం రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని సీతానాగులవరం, తర్లుపాడు, గొల్లపల్లి రోల్లుంపాడు, తాడివారిపల్లి నాగళ్ళముడుపు, చెన్నారెడ్డి పల్లి గ్రామాలలో ఉన్న పాఠశాలల్లో సందర్శించి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగినది. ఈ సందర్భంగా పాఠ శాలలో ఉపాధ్యాయుల సమస్యలను సమీక రించి ఉద్యోగులకు ప్రభుత్వం ఐఆర్ ప్రకటించి పిఆర్‌సి కమిటీ వేయాలని అలాగే, ప్రధాన ఉపా ధ్యాయులకు వెబెక్స్ మీటింగ్‌లను తగ్గించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ త్వరితగతిన ఇవ్వాలని, 2003 డిఎస్సి వారికి ఓల్డ్ పెన్షన్స్‌కి వర్తింప చేయాలని, సిపిఎస్‌ను రద్దు చేయాలని, హైస్కూల్స్‌లో స్టడీ అవర్ డిసెంబర్ మాసం నుండి అమలు చేయాలని, విద్యార్థుల హాజరు నమోదు కార్యక్రమాన్ని 10.30 సమయం ఇవ్వాలని, పదోన్నతుల సీని యార్టీని మెరిట్ ప్రాతిపదిక తయారు చేయాలని, సబ్జెక్ట్ కాంప్లెక్సను రెండు మండలాలు కలిపి నిర్వహించాలని బదిలీ అయిన ఉపాధ్యా యుల జీతాలను త్వరితగతిన అందజేయాల న్నారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్య క్షులు కశ్శెట్టి జగన్ బాబు, ప్రధాన కార్యదర్శి నజీర్ అహ్మద్, ఆర్థి కార్యదర్శి అంజనీ కుమార్ పాల్గొన్నారు.



## కల్తీ కల్లు తయారీ చట్టరీత్యా నేరం

నగరం, మేజర్‌న్యూస్: కల్తీ కల్లు తయారీ చట్టరీత్యా నేరమని, కల్లు తయారీకి మత్తు పదార్థాల వినియోగిస్తున్నందున తాగిన వారి ఆరోగ్యాలు క్షీణిస్తాయని స్థానిక ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సిఐ మార్టూరి శ్రీరామ్‌ప్రసాద్ హెచ్చరించారు. సోమవారం స్థానిక ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో నగరం, చెరుకుపల్లి, నిజాంపట్నం మండలాల పరిధిలోని కల్లు గీత కార్మికులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గీత కార్మికులకు కల్తీ కల్లు, లైసెన్సులేని కల్లు అమ్మకాలపై సిఐ శ్రీరామ్‌ప్రసాద్ అవగాహన కల్పించారు. ఎక్కడైనా కల్తీ కల్లు తయారు చేస్తున్నట్లు గుర్తించినవారు టోల్‌ఫ్రీ నెం.14405 లేక స్థానిక ప్రొహిబిషన్ & ఎక్సైజ్ స్టేషన్ నెం.9490455599కు సమాచారం ఇచ్చి, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు సహకరించాలని సిఐ శ్రీరామ్‌ప్రసాద్ కోరారు.

## భారత సేవా రత్న నేషనల్ అవార్డు పొందిన యల్లాప్రగడ సీతాపతి



నగరం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన నగరం గ్రామానికి చెందిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు, హిందూ ధర్మసేవా తత్పరులు యల్లాప్రగడ సీతాపతి భారత సేవా రత్న నేషనల్ అవార్డుకు ఎంపికయ్యారు. అంతర్జాతీయ మనం ఫౌండేషన్ 9వ వార్షికోత్సవం సందర్భంగా ఇటీవల హైదరాబాద్ త్యాగరాయ గానసభలో ఫౌండేషన్ చైర్మన్, ఫౌండర్ డాక్టర్ కె. చక్రవర్తి ఆధ్వర్యంలో సీతాపతికి 2025వ సంవత్సరానికి గౌరవ డాక్టరేట్ అందజేశారు. కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తి శ్రీరామ్‌మూర్తి, గ్రంథాలయ అధికారి డాక్టర్ మోర్ల శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు. డాక్టరేట్ పొందిన యల్లాప్రగడ సీతాపతిని గ్రామస్తులు, అభిమానులు, ఉపాధ్యాయులు అభినందించారు.

## 'సూర్య' వార్తకు స్పందన



తాళ్లూరు, మేజర్‌న్యూస్: తూర్పు గంగవరం గ్రామ పంచాయతీలోని తూర్పు గంగవరం గ్రామంలో ప్రదాన వీధుల్లో, సైడ్ కాలువల్లో మురుగునీరు చేరి దుర్వాసన వస్తుందనే వార్తపై తూర్పు గంగవరం పంచాయతీ కార్యదర్శి స్పందించి ప్రధాన వీధిలో పర్యటించి మురుగు నీరును తొలగించుటకు సైడ్ కాలువ పునర్నిర్మాణం చేయవల్సి వున్నదని గుర్తించారు. తదుపరి చర్యలు చేపడతామని తెలి యజేశారు. కార్యక్రమంలో చాట్ల ఇమ్మానుయేలు పాల్గొన్నారు.

# అర్జీదారుల్లో ఆనందంగా నింపాలి

## సకాలంలో సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి
## 'మీకోసం'లో జిల్లా సంయుక్త కలెక్టర్ గోపాలకృష్ణ అధికారులకు ఆదేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో అందిన అర్జీలను సత్వరం పరిష్కారించేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ అధికారులను ఆదేశించారు. సోమవారం ఒంగోలు కలెక్టరేట్‌లోని మీ కోసం సమావేశ మందిరంలో నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ, జిల్లా రెవెన్యు అధికారి చిన ఓబులేసు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు వరకుమార్, శ్రీధర్ రెడ్డి, జాన్సన్, పార్ధసారధిలతో కలసి పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ గోపాల క్రిష్ణ మాట్లాడుతూ అర్జీల పరిష్కారంలో ఎటువంటిజాప్యానికి తావులేకుండా నాణ్యతతో పరిష్కరించాలన్నారు. అర్జీదారుని సంతృప్తే ధ్యేయంగా అర్జీల పరిష్కారతీరు వుండాలని స్పష్టం చేశారు. జిల్లా అధికారులు వారి శాఖలకు సంబంధించిన అర్జీలను క్షుణంగా పరిశీలించి తమ సిబ్బందితో నిర్ణీత గడువులోగా త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అర్జీలు రీ-ఓపెన్ కాకుండా పరిష్కార చర్యలు ఉండాలన్నారు. ఫిర్యాదుదారులతో ముఖాముఖీగా మాట్లాడి ఫిర్యాదుదారుల సమస్యలను తెలుసుకుని పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించాలన్నారు.

# ఏపిపిఎస్‌సి పరీక్షలు పగడ్బందీగా చేపట్టాలి

## -నేటి నుండి 23 తేదీ వరకు పరీక్షలు నిర్వహణ
## - జిల్లా రెవెన్యూ అధికారి ఓబులేసు అధికారులకు ఆదేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఈ నెల 15వ తేదీ నుండి 23 తేదీ వరకు జరగనున్న ఏపిపిఎస్‌సి పరీక్షలకు ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పకడ్బంధీగా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని తమ ఛాంబర్‌లలో జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, సంబంధిత అధికారులతో సమావేశమై ఈ నెల 15వ తేదీ నుండి 23 తేదీల్లో జరగనున్న ఏపిపిఎస్‌సి పరీక్షల ముందస్తు ఏర్పాట్లుపై సమీక్షించి దిశానిర్దేశం చేశారు. లెక్చరర్స్, జూనియర్ లెక్చరర్స్ ఉద్యోగాల భర్తీకి ఎపిపిఎస్‌సి ఆన్‌లైన్ ద్వారా పరీక్ష నిర్వహించనుందని తెలిపారు. ఉదయం 9.30 నుంచి 12 గంటలు వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి 5 గంటలు వరకు పరీక్ష జరుగుతుందని చెప్పారు. జిల్లాలోని మొత్తం 6 సెంటర్స్‌లో పెద్దారవీడు మండలలోని దేవరాజుగట్టు వద్ద గల కృష్ణ చైతన్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్సెస్ నందు, మార్కాపురంలోని డాక్టర్ సామ్యూల్ జార్జ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్, టెక్నాలజీలో ఒంగోలు నగరంలోని బ్రిలియంట్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ నందు, వల్లూరులోని రైజ్ కృష్ణ సాయి ప్రకాశం గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ నందు, రైజ్ క్రిష్ణ సాయి గాంధీ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్ నందు ఒంగోలు నేషనల్ కౌన్సిల్ ఫర్ చర్చ్ సోషల్ యాక్షన్ ఇండియా నందు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షకు హాజరవుతున్న అభ్యర్థులను ఉదయం 8 నుంచి 9 గంటలు వరకు, మధ్యాహ్నం 1 గంట నుంచి 2గంటలు వరకు మాత్రమే పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించడం జరుగుతుందని తెలిపారు. పరీక్షల నిర్వహణలో ఛీఫ్ సూపరింటెండెంట్లదే కీలక బాధ్యత అని డిఆర్‌ఓ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎపిపిఎస్‌సి సెక్షన్ ఆఫీసర్ విజయకుమార్, డిపిఓ వెంకట నాయుడు, పోలీసు, రెవెన్యూ, వైద్యారోగ్యశాఖ ప్రతినిధులు, ఛీఫ్ సూపరింటిండెంట్లు, లైజనింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ చౌర్యంపై విజిలెన్స్ తనిఖీలు

## 45 బృందాలతో ఏకకాలంలో తనిఖీలు
## 326 కేసులు నమోదు - రూ.15.50 లక్షలు జరిమానా



చీమకుర్తి, మేజర్‌న్యూస్: అక్రమ విద్యుత్ వాడకం పై విద్యుత్ శాఖ విజిలేన్స్ అలాగే ఆపరేషన్ అధికారులు సోమవారం చీమకుర్తి సెక్షన్ పరిధిలో 45 బృందాలుగా విస్తృత తనిఖీలు చేప్పట్టి మొత్తము 326 కేసులు నమోదు చేయటమే కాకుండా 15లక్షల యాభై వేలు అపరాధ రుసుము వాసులు చేసినట్లు మాకినేని హరిబాబు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆపరేషన్, ఒంగోలు వారు తెలిపారు. 20మంది అధికారులు, 60మంది విద్యుత్ సిబ్బంది 45బృందాలుగా ఏర్పడి చీమకుర్తి సెక్షన్‌లో విద్యుత్ సర్వీసెస్‌లు తనిఖీ చేసారు. మీటర్ ఉండి విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న ఒకరికి గుర్తించి పది వేలు, మీటర్ లేకుండా డైరెక్ట్ గా వాడుకొను చున్న ఇద్దరినీ గుర్తించి పది వేలు అనుమతి కన్నా అధిక కేటగిరీ లో విద్యుత్ వాడుకొనుచున్న 16మందికి లక్ష ఇరవై వేలు అలాగే అనుమతించిన లోడు కంటే అదనంగా విద్యుత్ వాడుకునిచున్న 307 మందికి 14 లక్షల పది వేలు అపరాధ రుసుము విధించినట్లు తెలిపారు అలాగే విద్యుత్ సర్వీసుల తనిఖీలు విద్యుత్ చట్టంకు లోబడి ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో టి.హైమవతి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డిపిఈ ఆర్.మోహనరావు, డిప్యూటీఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, చీమకుర్తి, జి.పాండు రంగారావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఒంగోలు కే.వెంకటే శ్వర్లు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డిపిఈ, ఒంగోలు, టి.చంద్రశేఖర రావు, అసిస్టంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, చీమకుర్తి, కె.కోటయ్య, శ్రీ.బి. కోటేశ్వరరావు, అసిస్టంట్ ఇంజనీర్, డిపిఈ ఒంగోలు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి చేయూత అభినందనీయం



సిఎస్ పురం, మేజర్‌న్యూస్: పాఠశాల అభివృద్ధికి విద్యార్థుల సంక్షేమానికి కృషిచేసి విద్యాభివృద్ధికి చేయూతనివ్వడం అభినందనీయమని ప్రధానోపాధ్యాయుడు బి.డేవిడ్ అన్నారు.సోమవారం మండలంలో సి.నాగులవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు చింతపూడు పంచాయతీ కోమటిగుంట్ల గ్రామానికి చెందిన పాఠశాలలో 2007-8సంవత్సరం పదవతరగతిలో ప్రధమస్థానం సాధించిన పూర్వవిద్యార్థి బెల్లంకొండ ఖాజామస్తాన్ శ్రీమతి నాగూర్‌బీ దంపతులు సోమవారం విద్యార్థులకు జామెంట్రీబాక్సులు, నోటు బుక్స్, పెన్నులు, పెన్సిల్,రైటింగ్ ప్యాడ్లు తదితర విద్యాసామగ్రి అందజేశారు. అనంతరం ఖాజామస్తాన్ దంపతులను పాఠశాల సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో హెచ్.యం డేవిడ్, మాజీసర్పంచ్ జి.శ్రీనివాసులు, పాఠశాల సిబ్బంది, దాతలు పాల్గొన్నారు.

# గంగవరంలో పడకేసిన పారిశుధ్యం వార్తకు స్పందన



తాళ్ళూరు, మేజర్‌న్యూస్: తూర్పు గంగవరం గ్రామ పంచాయతీలోని తూర్పు గంగవరం గ్రామం లో ప్రదాన వీధుల్లో , సైడ్ కాలువల్లో మురుగునీరు చేరి దుర్వాసన వస్తుందనే వార్త పై తూర్పు గంగవరం పంచాయతీ కార్యదర్శి స్పందించి ప్రధాన వీధిలో పర్యటించి సదరు మురుగు నీరును తొలగించుటకు సైడ్ కాలువ పునర్నిర్మాణం చేయవల్సి వున్నదని గుర్తించారు. తదుపరి చర్యలు చేపడతామని తెలియజేశారు. చాట్ల ఇమ్మానియేలు పాల్గొన్నారు .

# అనాధ వృద్ధాశ్రమానికి రాయుడు ఆర్థిక సాయం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోని పిఆర్ కాలనీలో సంజీవిని ఫీచర్ హెల్ప్ చారిటబుల్ ఫౌండేషన్ సౌజన్యంతో నడపబడుతున్న సంజీవిని ఎడ్యుకేషన్ గురుకుల స్వచ్ఛంద సేవా సంస్థకు బేస్తవారిపేట హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు రాయుడు విద్యార్థులకు, అనాధ వృద్ధాశ్రమానికి 5000 రూపాయలు బహుకరించడం జరిగినది. ఆశ్రమం ఖర్చుల నిమిత్తం రూమ్ బాడుగ కరెంట్ బిల్లు వెజిటేబుల్స్ అవన్నీ దృష్టిలో ఉంచుకొని హెల్పింగ్ హాండ్స్ అధ్యక్షులు రాయుడు ఆర్థిక సహాయం అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాయుడు మాట్లాడుతూ హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ సంస్థకు సహకరించినటువంటి ప్రతి దాతకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ ఆశ్రమానికి మా వంతు సహాయం ఎల్లవేళలా ఉంటుందని తెలియజేశారు.

# మధ్యవర్తిత్వంపై అవగాహన అవసరం: జడ్జి బి.రూపశ్రీ



కనిగిరి, మేజర్‌న్యూస్:మధ్యవర్తిత్వంపై న్యాయవాదులు,పోలీస్ లు,పారా లీగల్ వాలంటీర్లు, ప్రజలు అవగాహన కలిగిఉండాలని కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ బి.రూపశ్రీ కోరారు. రాష్ట్ర, జిల్లా న్యాయసేవాధికార సంస్థల ఆదేశాల మేరకు దేశం కోసం మధ్యవర్తిత్వంపై ఈ నెల 10 వ తేది నుండి 16 వ తేది వరకు ఒక వారం అవగాహన ప్రచారం సందర్బంగా సోమవారం కనిగిరి కోర్టు ప్రాంగణంలో మధ్యవర్తిత్వంపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మధ్యవర్తిత్వం పాత్ర, వాటివల్ల కలిగే ప్రయోజనాలు, ఆవశ్యకత వంటిఅంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు, పోలీస్ సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్లు,వివిధ బ్యాంక్ ల ప్రతినిధులు, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చీమకుర్తి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఐజి త్రిపాటి




చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తి పోలీస్ స్టేషన్లో గుంటూరు రేంజ్ ఐ.జి.త్రిపాటి సోమవారం పోలీస్ స్టేషన్లో వార్షిక తనిఖీలు నిర్వహించారు... ఆయనకు పోలీసు అధికారులు ఘన స్వాగతం పలికారు. వార్షిక తనిఖీల్లో భాగంగా ఐదు పోలీస్ స్టేషన్లో నిర్వహించే పలు రికార్డులను పరిశీలించారు. పెండింగ్లో ఉన్న కేసులను త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. రౌడీ షీటర్లపై నిఘా ఉంచాలన్నారు.. ముఖ్య ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి వాటి పనితీరును సమీక్షించాలన్నారు. సమిష్టి కృషి, సమన్వయంతో మద్యం, గంజాయి, నాటు సారు అక్రమ రవాణాను నియంత్రించాలన్నారు. ఐ. జి. తో బోర్డు ఒంగోలు ఎస్పీ ఆర్. దామోదర్, డీఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, చీమకుర్తి సీఐ ఎం సుబ్బారావు, ఎస్సై కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

# చీమకుర్తిలో మంత్రి స్వామి, ఎమ్మెల్యే బి.ఎన్‌లకు ఘన స్వాగతం



చీమకుర్తి, మేజర్‌న్యూస్: అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తున్నామని రాష్ట్ర మంత్రి డోల బాలవీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. సోమవారం రాత్రి చీమకుర్తి పట్టణంలోని రాంనగర్ లోని 14, 15 వార్డులలో " సుపరి పాలన తొలిఅడుగు" కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి డోల బాలవీరాంజనేయ స్వామితో కలసి ఎమ్మెల్యే బిఎన్ విజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయో లేదా అని అడిగి తెలుసుకున్నారు. కాలనీవాసులు విద్యుత్ సమస్యను మంత్రి ఎమ్మెల్యే దృష్టి తీసుకువచ్చారు. వాటి పరిష్కారానికి అధికారులకు మంత్రి, ఎమ్మెల్యే ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి డోల బాలవీరాంజనేయ స్వామి మాట్లాడుతూ సంక్షేమ పథకాలు సకాలంలో ప్రజలకు చేరడానికి కూటమి ప్రభుత్వంలోనే సాధ్యమవుతుం దన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోనే కూటమి ప్రభుత్వంలోనే రాష్ట్ర ప్రగతి సాధ్యమన్నారు. ఎమ్మెల్యే బియన్ విజయ్ కుమార్ మాట్లాడుతూ పేదల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేసింది అని, ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేస్తున్నారన్నారు. పేదలకు మెరుగైన సంక్షేమం అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఏ. ఎం. సి.,చైర్మన్ మన్నం ప్రసాద్, పట్టణ పార్టీ అధ్యక్షులు ముప్పురి చల్లమయ్య, క్లస్టర్ ఇంచార్జి కాట్రగడ్డ రమణయ్య,, యద్దనపల్లి రామబ్రహ్మం, యూనిట్ ఇంచార్జి కె.గంగాధరావు, సెక్రటరీ శేషయ్య, జనసేన టౌన్ అధ్యక్షులు టి.రాము,గొల్లపూడి సుబ్బారావు,,జి.కోటేశ్వర రావు, ఈ.నారాయణ గారు, కౌన్సిలర్స్ గొల్లపూడి రమాదేవి, గోరంట్ల అంజలి, నియోజకవర్గ మహిళ పార్వతి,,పాపిరెడ్డి,,జానీ, ఆర్.శ్రీనివాసరావు, ఆర్..రాం బాబు,చంద్ర, అనిల్, శ్రీను మరియు మండల నాయ కులు, పట్టణ నాయకులు, కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి స్వామి చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత

టంగుటూరు మేజర్‌న్యూస్: టంగుటూరు బుచ్చిరాయ పాలెం గ్రామానికి చెందిన బొడ్డు బాల కిషోర్ కు 45000 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన పార్టీ అధ్యక్షులు కందుకూరి రాంబాబు, జన సైనికులు రామ్మోహనరావు, టంగుటూరు కృష్ణ, పేర్ల మురళి తదితరులు పాల్గొన్నారు.

# కరేడు భూసేకరణపై అపోహలు వద్దు: ఎమ్మెల్యే ఇంటూరి



ఉలవపాడు, మేజర్‌న్యూస్: ఇండోసోల్ కంపెనీ కి సంబంధించి కరేడు ప్రాంత భూముల సేకరణలో ఏ ఒక్క రైతుకు కూడా అన్యాయం జరగకుండా చూసే బాధ్యత తనదని శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు స్పష్టమైన హామీ ఇచ్చారు. మండలం కరేడు పంచాయతీలోని టెం కాయచెట్లపాలెం గ్రామంలో సోమవారం సాయంత్రం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రతి ఇంటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తొలి ఏడాదిలో జరిగి న అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. గ్రామస్తులు ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని ప్రజలకు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు భూ సేకరణ గురించి ప్రస్తావించగా ఏ ఒక్క రైతుకు అన్యాయం జర గదని, అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి న్యాయం చేసేందుకు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. భూ సేకరణలో భాగంగా పల్లెపాలెం, టెంకాయచెట్లపాలెం, బట్టిసోమయ్యయ పాలెం, కొత్తపల్లిపాలెం రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూస్తానని స్పష్టమైన హామీ ఇచ్చారు. అభివృద్ధిని ప్రతి ఒక్కరూ స్వాగతించాల్సిం దేనని, ప్రభుత్వానికి మనమందరం సహకరిం చాలన్నారు. రైతు బిడ్డగా రైతుల కష్టాలు బాధలు తనకు తెలుసని భూసేకరణ విషయం లో ఎవరి మాటలు నమ్మ వద్దని అసత్య ప్రచారాలపై అప్రమత్తంగా ఉం డాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు,గ్రామ పార్టీ అధ్యక్షుడు కోదూరు ఆదాము, వాయల అంకయ్య, పామంజి రామదాసు, వాయిల శ్రీను, ఆవుల యానాది, బాలమురళి, పామంజి పోలిశెట్టి, పోలుబోయిన శ్రీను,కన్నా ప్రసాద్, రాంబాబు, మెట్ల శ్రీనివాసుల రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా దర్బార్ నిర్వహించిన ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని బాపట్ల శాసనసభ్యుడు వేగేశన నరేంద్ర వర్మ తెలిపారు. సోమవారం సూర్యలంక రోడ్డు లోని తెదేపా క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల నుండి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. ప్రతి ఒక్క అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారితో చరవాణి ద్వారా మాట్లాడి త్వరితగతిన పరిష్కరించాలి ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్లు కాలువల నిర్మాణం వంటి కనీస వసతులపై అధికంగా విజ్ఞప్తులు వస్తున్నాయని గత వైసిపి ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో కనీస వసతులను కల్పించడంలో ఘోరంగా విఫలమైందని విమ ర్శించారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్య స్థాపనకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పాలన సాగుతుంద న్నారు. కూటమి నాయకులు, ప్రజలు, అధికారులు పాల్గొన్నారు.

# ప్రజల ఆకలి తీర్చటమే కూటమి లక్ష్యం: ఎమ్మెల్యే



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: పేద ప్రజలకు ఆకలి తీర్చటమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్న కూటమి ప్రభుత్వం, అధికారంలోకి వచ్చిన నాటినుండి 113 నియోజకవర్గాల్లో కొనసాగుతున్న అన్నా క్యాంటీన్లను ప్రతి నియోజకవర్గానికి విస్తరించేందుకు కృషి చేస్తోందని వేమూరు నియోజకవర్గ శాసనసభ్యులు నక్కా ఆనందబాబు అన్నారు.సోమవారం మండల కేంద్రమైన భట్టిప్రోలు లో మానేపల్లి వారి ధర్మ చెరువు స్థలములో అన్నా క్యాంటీన్ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే ఆనందబాబు శంకుస్థాపన చేశారు.అనంతరం జరిగిన సభకు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూను గుంట్ల సాయిబాబా అధ్యక్షత వహించారు.శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ఆనం దబాబు మాట్లాడుతూ అక్టోబర్ రెండవ తేదీ నాటికి భవన నిర్మాణం పూర్తి కావాలనే ఉద్దేశం ఆయన కాంట్రాక్టర్లు తెలిపారు.ఈ నిర్మాణాన్ని పూర్తి చేసే విధంగా అధికార లకు దిశానిర్దేశం చేశారు. 2019 వ సంవత్సరంలోనే అన్నా క్యాంటీన్ నిర్మాణానికి శ్రీకారం చుట్టామని పనులు ప్రారంభం కానున్న దశలో ఎన్నికల కోడ్ రావడంతో పనులు నిలిచిపోయాయని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ము మ్మనేని వెంకటసుబ్బయ్య వేమూరు నియోజకవర్గ పార్టీ పరిశీలకులు వంగా సామిరెడ్డి వేమూరు మార్కెటింగ్ యాడ్ చైర్పర్సన్ గొట్టిపాటి జయ వెంకట పూర్ణ కుమారి జెడ్పిటిసి తిరువేదుల ఉదయభాస్కరి,వాకా శేషబాబు, భట్టిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు గోనసపుడిలో ఎమ్మెల్యే ఏలూరి పర్యటన




చిన్నగంజాం, మేజర్‌న్యూస్: పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సంబ శివరావు మంగళవారం మండ లంలోని గోనసపుడి గ్రామంలో పర్యటించనున్నారు. ముందుగా సాయంత్రం 4.00 గంటలకు గ్రామంలో నల్ల బర్లీ పొగాకు కొనుగోలు కేంద్రాన్ని ప్రారం భించినంతరం 'సుపరి పాలనలో తొలి అడుగు - ఇంటింటికీ టీడీపీ' కార్యక్ర మంలో పాల్గొంటారని ఏలూరి క్యాంపు కార్యాల యం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ పర్యటనలో కూటమి నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని కోరారు.

## అర్హులైన వారికి సంక్షేమ ఫలాలు



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అర్హులందరికీ అందిస్తూ రాష్ట్రంలో సుపరిపాలన అందించే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు అన్నారు. ఆయనతోపాటు మార్కెట్ యార్డ్ చైర్మన్ గొట్టిపాటి జయ వెంకట పూర్ణకుమారి, వేమూరు నియోజకవర్గ పార్టీ పరిశీలకులు వంగా సాంబిరెడ్డి,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా, మండల పార్టీ కన్వీనర్ వాకా శేషబాబు, నాయకులు మాచర్ల నాగరాజు,దీపాల శివప్రసాద్,జొన్నాదుల వెంకటేశ్వర్లరావు,వామనపల్లి కోటేశ్వరరావు, మోటూరు పుణ్య శ్రీనివాసరావు,డొక్కు శ్రీనివాసరావులు, తహసిల్దార్ ఎం శ్రీనివాసరావు,ఆర్ ఐ ఫణి కుమార్ ,ఎంపీడీవో ఎస్ వెంకటరమణ,వీఆర్వోలు లక్ష్మి,కాళీ కృష్ణ పలువురు తెలుగుదేశం పార్టీ మండల, గ్రామ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## అశోక్ గజపతిరాజు గవర్నర్‌గా నియామితం అభినందనీయం
### -ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: నిష్కపటత్వం, పరిపా లనా జ్ఞానం, ప్రజా సేవకు పేరుగాంచిన రాజనీతిజ్ఞుడు, విలువలతో కూడిన రాజకీయాలకు, మచ్చలేని ప్రజా సేవ కు మారుపేరుగా నిలిచిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతి రాజు గోవా గవర్నర్ గా నియమితులు కావడం సంతో షకరం అన్నారు బాపట్ల నియోజకవర్గ శాసనస భ్యుడు వేగేశన నరేంద్ర వర్మ రాజు. వారికి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ నిబద్ధత, రాజనీతులకు నిలువు టద్దం అశోక్ గజపతిరాజు ఆయనకి దక్కిన ఈ గౌరవం ఉత్తరాంధ్ర ప్రజ లకే కాక తెలుగువారికి దక్కిన గౌరవంగా మాకు స్వయ ంగా దక్కినంత సంతోషం అని తెలియజే శారు. ఆయనకు ఈ కొత్త బాధ్యతలతో విజయవంతమైన పదవీ కాలం కలగాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలియజేశారు.

# స్థానిక సంపదకు లభించిన జాతీయ ప్రమాణం



సూర్య ప్రతినిధి బాపట్ల: బాపట్ల జిల్లా చీరాల సిల్క్ చీరలు తమదైన ప్రత్యేకతతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొం దాయి. న్యూఢిల్లీలోని భారత్ మండపంలో సోమవారం ఘనంగా నిర్వహించిన ఒక జిల్లా - ఒక ఉత్పత్తి అవా ర్డుల ప్రదానోత్సవంలో చీరాల కుప్పడం చీరలు ఎంపికై, జిల్లాకు అరుదైన గౌరవాన్ని తీసుకొచ్చాయి. కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ నుంచి బాపట్ల జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి ఈ ప్రతిష్టాత్మక అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర జౌళి, వస్త్ర పరిశ్రమ శాఖ మంత్రి సవిత హాజరయ్యారు. చీరాలలో నేయబడే కుప్పడం సిల్క్ చీరలు వాటి ప్రత్యేకమైన నాణ్యతకు, ఆకట్టుకునే రంగుల శైలి, నూతన డిజైన్లతో విస్తృత ఆదరణ పొందు తున్నాయి. ఈ చీరలకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించడం పట్ల చీరాల ప్రాంతంలోని చేనేత కళాకారులు, నేత కార్మికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి మాట్లాడుతూ చీరాల చీరలకు లభించిన ఈ జాతీయ గుర్తింపు జిల్లాకు గర్వకారణమ న్నారు. ఓ డి ఓ పి పథకం ద్వారా స్థానిక సంప దకు జాతీయ ప్రమాణం లభించిందని, ఇది తమ ఉత్పత్తు లకు మరింత మార్కెట్‌ను తెరిచే అవకాశం కల్పిస్తుందని హస్తకళా కారులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. చీరాల చీరల వైభవం, నాణ్యతకు ఈ అవార్డు ఒక నిదర్శనమని, దీని ద్వారా చీరాల నేత కళ ప్రపంచానికి మరింత చేరువవుతుందని ఆశాభావం వ్యక్తమవుతోంది.




# కుటుంబ సాధికార సారధులు ఎంతో కీలకం

## పార్టీ బలోపేతంలో కీలక పాత్ర: మంత్రులు గొట్టిపాటి, డాక్టర్ స్వామి

కనిగిరి, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీలో కుటుంబ సాధికార సారధులు ఎంతో కీలకమైన స్థానం కలిగి ఉన్నారని, పార్టీ కార్యక్రమాలను చురుగ్గా చేపట్టి ప్రజల్లోకి తీసుకువెళ్ళాలని రాష్ట్ర మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. వారు స్థానిక అమరావతి గ్రౌండ్స్‌లో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అధ్యక్షతన జరిగిన సమీక్షా సమావేశంలో క్లస్టర్,యూనిట్, బూత్, కెఎస్ఎస్ సభ్యులతో మంత్రులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ 'సుపరిపాలన లో తొలి అడుగు' కార్యక్రమం ప్రతి బూత్ వద్ద ప్రతిరోజూ కొనసాగించాల్సిన అవసరం ఉందన్నారు. బూత్ ఇన్‌చార్జ్‌లు, కెఎస్ఎస్ సభ్యులు నిర్దేశిత లక్ష్యాలను అదే రోజు పూర్తిచేయాలని తెలిపారు. ప్రతి కుటుంబానికి చేరి, అభివృద్ధి, సంక్షేమంపై అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. కనిగిరి నియోజకవర్గ అభివృద్ధి పథంలో వేగంగా దూసుకుపోతుందని, నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి నాయకత్వం ప్రస్తావిస్తూ మంత్రులు ప్రశంసించారు. ప్రజలకు అనుకూలంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం, సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్యే చురుకుగా పనిచేస్తున్నారని వారు పేర్కొన్నారు. భవిష్యత్తులో కెఎస్ఎస్ సభ్యులుకు పార్టీలో తగిన గుర్తింపు లభిస్తుందని చెప్పారు. ప్రజలకు మంచి చేసే నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అయితే, కీడు చేసే నాయకుడు వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి అని వారు ఆరోపించారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలిపిన వ్యక్తి చంద్రబాబు నాయుడు అని, రాష్ట్రాన్ని అప్పుల్లో కూర్చేసి వెనకడుగు వేసేలా జగన్ పాలన అని విమర్శించారు. ప్రతి బూత్‌లో సుపరిపలనలో తొలిఅడుగు మరింత వేగవంతం చేయాలన్నారు. కుటుంబ సాధికార సారధులు ప్రజలతో నిత్యం మమేకం కావాలని పార్టీ విజయమే లక్ష్యం అని వారు పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు, నంబుల వెంకటేశ్వర్లు, సానికొమ్ము తిరుపతిరెడ్డి, పువ్వాడి వెంకటేశ్వర్లు, వేమూరి రామయ్య, పట్టణ టీడీపి అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులు రెడ్డి, యువత అధ్యక్షులు షేక్ ఫిరోజ్ క్లస్టర్, యూనిట్, బూత్, కెఎస్ఎస్ సభ్యులు పాల్గొన్నారు.







## ప్రజలకు విద్యుత్తు సమస్య రానివ్వం

**మొదటి పేజీ తరువాయి** మోపకుండా వారి అవసరాలకు తగినట్లుగా నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేసేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. విద్యుత్ లోడ్ ఆధారంగా సబ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రాష్ట్రంలో 70 వేలకు పైగా వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఇచ్చామన్నారు. సౌర విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించేలా పి.ఎం.సూర్యాఘర్ పథకంలో భాగంగా ప్రతి నియోజకవర్గంలో పదివేల సోలార్ విద్యుత్ కనెక్షన్లు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించామన్నారు. ఈ ప్రక్రియ కూడా వేగంగా జరుగుతున్నట్లు తెలిపారు. కరెంటు సరఫరాలో నష్టాలను తగ్గించేందుకు సబ్ స్టేషన్ల సమీపంలో పి.ఎం.కుసుమ్ పథకంలో భాగంగా కూడా సౌర విద్యుత్ ఉత్పత్తికి ప్రాధాన్యమిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపీ సిపిడిసిఎల్ ఎస్.ఈ. కట్టా వెంకటేశ్వర్లు, ఆర్డిఓ కేశవర్ధన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫూర్, జడ్పిటిసి కస్తూరి రెడ్డి, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, స్థానిక అధికారులు, ప్రజా పతినిధులు పాల్గొన్నారు.






# టిడిపికి దర్శి కంచుకోటగా మారాలి

**మొదటి పేజీ తరువాయి** చేస్తామన్నారు. రైతుల అవసరాలను గుర్తించి వాటిని తీర్చే విధంగా విద్యుత్ శాఖ పనిచేస్తున్నట్లు మంత్రి స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో 70 వేలకు పైగా కొత్త విద్యుత్ కనెక్షన్లు ఇచ్చామన్నారు. సౌర విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించేలా పి.ఎం.సూర్యఘర్ పథకంలో భాగంగా ఇళ్ల పైన సౌర ఫలకలు ఏర్పాటు చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా పి.ఎం.కుసుమ్ పథకంలో భాగంగా సబ్ స్టేషన్‌లకు సమీపంలోనే సౌర విద్యుత్తును ఉత్పత్తి చేసి, ఈ స్టేషన్లకు అనుసంధానం చేసి, సరఫరాలో నష్టాలను నివారించి రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వివరించారు. దీనికి ముందుగా రూ.2.30 కోట్ల వ్యయంతో నిర్మించే కురిచేడు, దేకనకొండ, మర్లపాలెం రోడ్డుకు శంకుస్థాపన చేశారు.

దర్శి అభివృద్ధికి సహకారం అందిస్తాం: మంత్రి స్వామి

ఈ సందర్భంగా మంత్రి బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ దర్శి నియోజకవర్గ అభివృద్ధి తన సహకారం వెల్లప్పుడు ఉంటుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి డా. డోల శ్రీబాలవీరాంజనేయస్వామి భరోసాను ఇచ్చారు. ప్రజల సంక్షేమం కోరుకునే పార్టీ టిడిపి అని వివరించారు. సుపరిపాలన అందిస్తున్న ఎన్డీయే కూటమిపై వైసిపి విమర్శలు సిగ్గు చేటు. పర్యటనల పేరుతో మనిషులను హతమార్చడం జగన్మోహన్‌రెడ్డికి పరిపాటిగా మారింది, మృతి చెందిన దళిత వ్యక్తిని కూడా పరామర్శించకపోవడం తన మానవత్వం ఏమిటనేది ప్రజలు గమనించారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రతి హామీని తూచా తప్పకుండా అమలు చేస్తున్నామన్నారు. త్వరలో ప్రకాశం జిల్లా కరువు నివారణకు వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేస్తామని స్వామి వెల్లడించారు. ఇలా అభివృద్ధి ప్రభుత్వాన్ని ఆదరించండి తిరిగి దర్శిలో తెలుగుదేశం జెండా ఎగరవేసేందుకు దర్శి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మికి సహకారం అందించాలని బాల వీరాంజనేయ స్వామి పిలుపునిచ్చారు.

**దర్శి ప్రాంత ప్రజల శ్రేయస్సుకు నిరంతర కృషి: గొట్టిపాటి లక్ష్మి**

ఈ సందర్భంగా టిడిపి దర్శి ఇన్‌చార్జ డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ దర్శి నియోజకవర్గ ప్రజల శ్రేయస్సుకు నిరంతరం గొట్టిపాటి కుటుంబం కృషి చేస్తుందన్నారు. మన కల్లూరు గ్రామంతో నా బంధం విడదీయరాని బంధం ఉంది. మంత్రులు గొట్టిపాటి రవి కుమార్, డా. డోల శ్రీబాలవీరాంజనేయస్వామిల సహకారం మరువలేనిది. మా బాబాయ్ గొట్టిపాటి రవికుమార్ నేడు విద్యుత్ శాఖ మంత్రిగా ఉండి ఇదే గ్రామంలో వోల్టేజ్ సమస్య శ్వాసత పరిష్కారం అయ్యే విధంగా నాలుగు కోట్లతో 33 కెవి సబ్ స్టేషన్‌ను ఏర్పాటు చేసేందుకు భూమి పూజ చేయడం నాకెంతో గర్వంగా ఉంది. ఇలా గొట్టిపాటి కుటుంబానికి కల్లూరు అభివృద్ధికి అనుబంధం ఉంది అని నేను ఈ సందర్భంగా చెప్పదలుచుకున్నాను. అదేవిధంగా వెనుకబడిన దొనకొండ ప్రాంతంలో వలసలు నివారించి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యం దిశగా సోలార్ పార్కు ఏర్పాటుకు దొనకొండ ను ఎంపిక చేయడం పట్ల వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మన దర్శి అభివృద్ధి కోసం కృషి చేద్దాం, అభివృద్ధిని ముందుకు తీసుకువెళదామని తెలియజేశారు. అనంతరం సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో దర్శి మార్కెట్ యాడ్ చైర్మన్ దారం నాగవేణి, సుబ్బారావు, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, కురిచేడు, దొనకొండ, ముండ్లమూరు, దర్శి, తాళ్లూరు మండల పార్టీ అధ్యక్షులు పిడతల నేమిలయ్య, మోడీ ఆంజనేయులు, కూరపాటి శ్రీను, మరెళ్ల వెంకటేశ్వర్లు, మేడగం వెంకటేశ్వర రెడ్డి, నియోజకవర్గం లోని క్లస్టర్లు, యూనిట్ ఇంచార్జిలు, బూత్ ఇంచార్జిలు, నియోజకవర్గం లోని కూటమి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.




# అధైర్య పడొద్దు ఆదుకుంటాం

- వైద్యానికి అయ్యే ఖర్చులు ప్రభుత్వమే భరిస్తుంది

- మంత్రులు గొట్టిపాటి, స్వామి, డాక్టర్ లక్ష్మీ దంపతులకు కృతజ్ఞతలు తెలిపిన తల్లిదండ్రులు



దర్శి, మేజర్‌న్యూస్: కురిచేడు మండలంలోని కల్లూరులో సోమవారం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు రవి కుమార్, బాల శ్రీబాలవీరాంజనేయస్వామి దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి డాక్టర్ కడియాల లలిత్ సాగర్ రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే నారపు శెట్టి పాపారావు పాల్గొన్నారు. ఏడాది కూటమి పాలనలో చేసిన అభివృద్ధి సంక్షేమం గురించి ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు తెలియజేశారు. సమస్యలు ఏమైనా ఉంటే అడిగి తెలుసుకున్నారు గ్రామంలో పర్యటిస్తుండగా ఆ గ్రామానికి చెందిన బాలుడికి ఆరోగ్య పరిస్థితి బాగాలేదు అని తెలుసుకొని తల్లిదండ్రులతో మంత్రి గొట్టిపాటి రవికుమార్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి డాక్టర్ లలిత్ సాగర్ మాట్లాడారు. ఆ గ్రామానికి చెందిన నాయని వెంకటేశ్వరావు కోటమ్మ దంపతుల కుమారుడు కార్తీక్‌కు గత కొంతకాలం నుండి అనారోగ్యానికి గురైయ్యాడు తమ బిడ్డకు నయం చేయించాల్సిందిగా టిడిపి నేతలను తల్లిదండ్రులు కోరారు. ఆబాబుకు సంబంధించిన ఆరోగ్య రికార్డుల ను మంత్రి గొట్టిపాటి గొట్టిపాటి లక్ష్మి డాక్టర్ లలిత్ సాగర్ పరిశీలించారు. సంబంధిత వైద్యులతో మాట్లాడి బాబుకు ఆరోగ్యవంతునిగా చేస్తామని డాక్టర్ లక్ష్మి దంపతులు అభయమిచ్చారు. పిల్లాడికి అయ్యే వైద్య ఖర్చులు మొత్తం ప్రభుత్వం భరిస్తుందని మంత్రి రవికుమార్ హామీ ఇచ్చారు మంత్రి రవికుమార్ డాక్టర్ లక్ష్మి డాక్టర్ లలిత్‌సాగర్‌లకుబాబు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

## గంజాయి మత్తు పదార్థాలు కలిగి ఉంటే కఠిన చర్యలు :ఎస్ఐ




తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని ఆవుల షెడ్లు యజమానులకు, గేదెల షెడ్డుల యజమానులకు తాళ్ళూరు పోలీస్ స్టేషన్ నందు స్థానిక ఎస్సై సింగంశెట్టి మల్లికార్జునరావు షెడ్లలో పనిచేసే ఇతర రాష్ట్రాల నుండి అనగా బీహార్, ఒడిస్సా, ఛత్తీస్గఢ్ తదితర రాష్ట్రాల నుండి వచ్చి షెడ్లలో పనిచేస్తున్న వర్కర్స్ గురించి పూర్తి వివరాలు షెడ్డు యజమానులు తెలపాలని సూచించారు. అలాగే మత్తుపదార్థాలు గంజాయి నిషేధం గురించి వివరించారు. ఎవరైనా గంజాయి మత్తు పదార్థం కలిగి ఉంటే వారిపై కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. నెంబర్ ప్లేట్స్ లేని మోటార్ సైకిల్, డాక్యుమెంట్స్ లేని వాహనాలుపై రోడ్లమీద సంచరిస్తే కేసు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. కల్తీపాలు తయారుచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.





# ముక్తేశ్వరంలో 'సుపరిపాలనలో తొలి అడుగు'లో మంత్రి గొట్టిపాటి

బల్లికురవ, మేజర్‌న్యూస్: అద్దంకి నియోజకవర్గంలో సోమవారం మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పర్యటించారు. బల్లికురవ మండలం ముక్తేశ్వరంలో సుపరిపాలనలో తొలి అడుగులో మంత్రి గొట్టిపాటి పాల్గొన్నారు. ఇంటింటి ప్రచారం నిర్వహించిన, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.ముక్తేశ్వరంలో నూతనంగా నిర్మించిన అంతర్గత సీసీ రోడ్డును ప్రారంభించారు. చెన్నుపల్లి వైదన మధ్య రూ.3.75కోట్లతో నిర్మించిన తారురోడ్డును ప్రారంభించారు. అస్తవ్యస్త రోడ్లతో వైసీపీ హయాంలో ఆపిన బస్సును పునఃప్రారంభిస్తామని గ్రామస్థులకు మంత్రి హామీ ఇచ్చారు. త్వరలోనే అర్హులైన వితంతువులకు పింఛన్లు అందిస్తారు. నెలాఖరులోగా నియోజకవర్గంలో మూడో విడత సైకిళ్లను పంపిణీ చేస్తాం, తల్లికి ఎంతమంది పిల్లలు ఉంటే అంత మందికి తల్లికి వందనం అమలు చేశాం, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఎన్నికల హామీలను అమలు చేస్తున్నామని అన్ని వర్గాల వారి అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యంగా పనిచేస్తుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు.



## ఎస్సీ బాలికల,బాలుర హాస్టల్లో ఆకస్మిక తనిఖీ చేసిన మంత్రి డోలా

పొదిలి, మేజర్‌న్యూస్: స్థానిక ఎస్సీ బాలికలు మరియు బాలుర వసతి గృహాలను సోమవారం రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి ఆకస్మికంగా తనిఖీ చేశారు. కనిగిరి నియోజకవర్గంలో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొని వస్తూ మార్గమధ్యమైన పొదిలి పట్టణంలో ఎస్సీ హాస్టల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆయన స్వయంగా పరిశీలించారు, మొదటిగా బాలికల వసతి గృహంలో పనులను పరిశీలించి అధికారులు, కాంట్రాక్టర్లకు పలు సూచనలు ఇచ్చారు, పనుల సమయంలో నాణ్యతను తప్పనిసరిగా పాటించాలన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వసతి గృహాలను సుందరంగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. అనంతరం బాలికలతో మాట్లాడుతూ బాగా చదువుకొని మంచి మార్కులు సాధించాలని కోరారు. భోజనం ఎలా ఉంటుంది,కూరలు ఎలా ఉంటున్నాయి, మంచి బియ్యంతో అన్నం పెడుతున్నారా అంటూ విద్యార్థినిలతో మమేకమై



ఆప్యాయంగా మాట్లాడారు. అనంతరం గత విద్యా సంవత్సరంలో పదో తరగతి విద్యార్థులకు ఎన్ని మార్కులు వచ్చాయని వార్డెన్ ను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వెల్ఫేర్ ఈడి వెంకటేశ్వర నాయక్, వార్డెన్ హరిబాబు, పొదిలి, మర్రిపూడి మండలాలకు గిరిజన తెలుగుదేశం పార్టీ నాయకులు, టిడిపి రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి ఎర్రమోతు శ్రీనివాసులు,మాజీ జెడ్పిటిసి సభ్యులు తుళ్లూరి నరసింహారావు,వైస్ ఎంపీపీ గొంటు హనుమారెడ్డి,టిడిపి జిల్లా అధికార ప్రతినిధి రేగుల వీరనారాయణ, లెక్కల భాస్కర్ నాయుడు, పాలడుగు రమేష్ చౌదరి, గుండపనేని శ్రీనివాసులు, మాజీ ఎంపీటీసీ సభ్యులు శ్రీనివాసులు, పొదిలి మండల యువ నాయకులు దోర్నాల అంజిరెడ్డి కట్టవెంకట్రావు తలమల్ల వెంకటరావు తదితరులు అధికారులు పాల్గొన్నారు.

## ఎర్రచందనం పేరు చెప్పి వెంచర్లు వేసే వారికిపై చర్యలు తీసుకోవాలి

- జిల్లా అటవీ శాఖాధికారికి విన్నకోట సురేష్ వినతి

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లాలో ఎర్రచందనం, శ్రీ గంధం పేరుతో చాలాచోట్ల సారవంతమైన నేల కాకపోయినా వెంచర్లు వేసి అక్కడ ఎర్రచందనం చెట్లు పెంచి 15 సంవత్సరాల తర్వాత మీకు కోట్లాది రూపాయలు వస్తాయని నమ్మ పలికి మోసపూరితమైన ప్రకటనల చేస్తూ వినియోగదారులు, ఏజెంట్లను మోసం చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రియల్ ఎస్టేట్ ఏజెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు విన్నకోట సురేష్ బాబు డిమాండ్ చేశారు. ఇలాంటి వెంచర్లు వేసే వారి మీద దృష్టిపెట్టి తగిన చర్యలు తీసుకోవలసినదిగా సోమవారం జిల్లా అటవీ శాఖ అధికారి వినోద్ కుమార్‌ని కలిసి వినతి పత్రం అందజేశారు. మాయ మాటలతో జనాలను మభ్యపెట్టి వాళ్లకి అంటగడుతున్నారు. వీటి గురించి అవగాహన లేని



వినియోగదారులు, ఏజెంట్లు వాళ్ల వలలో పడి మోసపోతున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో విన్నకోట సురేష్ బాబుతో పాటు రాష్ట్ర జనరల్ సెక్రెటరీ స్వర్ణ అనిల్ కుమార్, సెక్రెటరీ సుద్దపల్లి శ్రీను ఉన్నారు.

## వేములపాడులో వాహనదారులకు ఈ-చలానా



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: కనిగిరి టు కంభం రోడ్డులో వేములపాడు వద్ద హనుమంతునిపాడు ఎస్సై కె.మాధవరావు ఈ-చలానా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు ప్రతి ఒక్కరికి డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి పరిమితికి మించి ఆటోలలో ప్రయాణించడం వలన ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్నాయని తెలియజేశారు. డ్రైవర్లు ప్రయాణికులు సమన్వయం పాటించి ప్రాణాలను కాపాడుకోవాలని అన్నారు. ఆటో డ్రైవర్లు నియమాలు పాటించకపోతే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వ్యవసాయ కూలీలు ఎక్కువమంది ఆటోలలో వెళ్లి ప్రమాదం బారిన పడిన సంఘటనను గుర్తు చేశారు. అనంతరం ఈ-చలానా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# రీసెర్చ్ సెంటర్ అనుమతి పొందిన సెయింట్ ఆన్స్ కళాశాల

వేటపాలెం, మేజర్‌న్యూస్: స్థానిక సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, చీరాలలో జె.ఎన్.టి.యు కాకినాడ వారి పరిశోధనా కేంద్రాల ఏర్పాటుకు(రీసెర్చ్ సెంటర్) అనుమతి లభించినట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణా రావు, శ్రీమంతుల లక్ష్మణ రావు సంయుక్తముగా ఒక ప్రకటనలో తెలియజేశారు. జవహర్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ, కాకినాడ వారు కళాశాలలో 5 విభాగాలలో పరిశోధనా కేంద్రాలకు (రీసెర్చ్ సెంటర్)ల ఏర్పాటుకు అనుమతి లభించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.జగదీష్ బాబు ఒక



ప్రకటనలో తెలిపారు. సివిల్ ఇంజినీరింగ్, మెకానికల్ ఇంజినీరింగ్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజినీరింగ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగాలలో రీసెర్చ్ సెంటర్‌ల ఏర్పాటుకు కు అనుమతి లభించినట్లు తెలిపారు. ఈ అనుమతులు రెండు సంవత్సరాలపాటు అమలులో ఉంటాయని తెలిపారు. కళాశాల యాజమాన్యము విద్యార్థులకు కలుగ చేసిన ఆధునిక సాంకేతిక విద్యాబోధన సౌకర్యాలు, అత్యంత అధునిక లేబరేటరి, లైబ్రరీ సౌకర్యాలు, యూనివర్సిటి పరిశోధనా కేంద్రాల అనుమతులు లభించడానికి దోహద పడినట్లు తెలిపారు. ఈ పరిశోధనా కేంద్రాలకు యూనివర్సిటి వారు రీసెర్చి నిమిత్తము వివిధ అధ్యాపకులకు అనుమతి మంజూరు చేస్తారని తెలిపారు




## 2వ రోజు కొనసాగిన కార్మికుల సమ్మె

గిద్దలూరు, మేజర్‌న్యూస్: స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు నిరవధిక సమ్మెలో భాగంగా 2వ రోజు మోకాళ్ళపై నిల్చుని నిరసన తెలియజేశారు. ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని, జీవో నంబర్ 36 ప్రకారం వేతనాలు పెంచాలని, సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని, ఆప్కాస్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు ఆవులయ్య మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీలలో ఇంజనీరింగ్ కార్మికులు ఆదివారం తెల్లవారుజాము నుంచి సమ్మెలోకి వెళ్లారని తెలిపారు. ప్రజారోగ్యం, ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని కార్మిక సంఘాల నాయకులతో చర్చలు జరిపి, సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పి.మస్తాన్ రెడ్డి, ఎం.మౌలాలి, నాగయ్య, పుల్లయ్య, రంగస్వామి, శ్రీరాములు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న వారికి సేవ చేయడమే మా లక్ష్యం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో ఆపన్నులకు అండగా నిలబడతామని ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు బండ్రెడ్డి గోపి అన్నారు. కర్లపాలెం మండలం సమ్మెట వారి పాలెం పంచాయతీలో సమ్మెట శ్రీనివాసరెడ్డికి చెందిన ఇల్లు స్టార్ట్ సర్క్యూట్‌తో పూర్తిగా కాలిపోవడంతో ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా బండ్రెడ్డి గోపి మాట్లాడుతూ తాము అందించే సహాయం చిన్నదైనా కష్టకాలంలో ఉన్న బాధ్యత కుటుంబానికి కొంత ఊరట నిస్తుందని తెలిపారు. తమ సభ్యుల సహాయ సహకారాలతో ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని చెప్పారు. బాధితులకు నష్టం జరిగిన వెంటనే తమ సభ్యుడు మద్దిబోయిన గోపి ఆర్గనైజేషన్ సభ్యుల దృష్టికి తీసుకువచ్చారని వెంటనే సహాయం చేశామన్నారు. కష్టాల్లో ఉన్న వారికి సహాయం అందించడం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు, కోశాధికారి జోగి సువర్ణ రాజు, మద్దిబోయిన గోపి, నందిపాటి శ్రీరాం సునీల్, బండ్రెడ్డి అంకమ్మరావు ఉన్నారు.

## నాకు రక్షణ కల్పించండి: డాక్టర్ తాడివలస



చీరాల రూరల్, మేజర్‌న్యూస్: బుర్ల వెంకట్రావు నుంచి రక్షణ కల్పించాలని డాక్టర్ తాడివలస దేవరాజు సోమవారం జిల్లా అధికారులను ఆశ్రయించి మొర పెట్టుకున్నారు. బాపట్లలో జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలలో శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ తాడివలస దేవరాజు రెంట్ అగ్రిమెంట్ వివాదం చీరాల కోర్టులో ఉండగా భవనం యజమాని బుర్ల వెంకటరావు తన రాజకీయ, ఆర్థిక, అంగ బలంతో హాస్పిటల్‌ను ఖాళీ చేపించడానికి ప్రయత్నిస్తూ తనపై అధికారులకు పిర్యాదులు చేస్తూ మానసికంగా, శారీరకంగా ఇబ్బంది పెడుతున్నారని చెప్పారు. హాస్పిటల్‌పై తప్పుడు ప్రచారాలు చేస్తూ ఉన్నారు అని, కోర్టు నిర్ణయం వచ్చేంతవరకు శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ ద్వారా వైద్య సేవలు అందించుటకు, ఎటువంటి ఆటంకాలు లేకుండా బుర్ల వెంకటరావుతో పాటు అతని బావమరిది భాస్కరరావు నుండి రక్షణ కల్పించాలని కోరారు.

## చిలుమూరు ఆలయ అభివృద్ధికి నిధులు విడుదల




కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు మండల పరిధిలోని చిలుమూరు గ్రామంలోని ఉభయ రామలింగేశ్వర క్షేత్రం అభివృద్ధి పనులకు ప్రభుత్వం 73 లక్షల రూపాయల నిధులను విడుదల చేయడం హర్షించదగ్గ విషయమని మండల టిడిపి కన్వీనర్ మైనేని మురళీకృష్ణ తెలిపారు. సోమవారం మైనేని స్వగృహంలో జరుగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోయే కృష్ణ పుష్కరాల అభివృద్ధి పనులకు రెండు కోట్ల 93 లక్షల రూపాయల ఎస్టిమేషన్ పంపగా మొదటి విడత 73 లక్షలు నిధులు మంజూరైనట్లు తెలిపారు. ఇందుకు సహకరించిన దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు, మండల టిడిపి అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ లను చిలుమూరు దేవస్థానం వ్యవస్థాపక ధర్మకర్త హరి దుర్గ నాగేశ్వరరావు దేవస్థాన సభ్యులు మైనేని మురళీకృష్ణ ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పెదపూడి నాగరాజు, యద్ల శ్రీనివాస్,గాదె చంటి, వీరంకి చిట్టిబాబు, గొరిగపూడి ఈశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత లక్ష్యంతో విద్యనభ్యసించాలి



చీరాల రూరల్, మేజర్‌న్యూస్: యల మంచిలి గ్రూప్ ఆఫ్ డెవలప్మెంట్ ఫౌండే షన్ చే నడుపబడుచున్న వి.ఆర్.ఎస్. వై.ఆర్.ఎన్ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం పాలటెక్నిక్ ప్రదమ సంవత్సరంలో చేరబోవు విద్యార్థులకు కోర్సుపై అవగాహన కార్యక్రమం నిర్వహి ంచారు. కళాశాల అకడమిక్ డైరెక్టర్ ప్రిన్సిపాల్ డా.పొగడదండ రవికుమార్ మాట్లాడుతూ కళాశాలలోని విద్యా విధానాన్ని, వసతులను, విద్యార్థులు పాటించవలసిన విధి విధానాలను కోర్సు పూర్తి అయిన తరువాత విద్యార్థులకు ఏ విధమైన ఉద్యోగాలు వస్తాయో వాటిని గురించి వివరించారు. కళాశాల డిప్లొమా ప్రిన్సిపాల్ డా.ఆర్.రాధాకుమారి మాట్లాడుతూ విద్యార్థుల కు అవసరమైన గ్రంథాలయం, ప్రయోగశా లలు, ఆటలు, ఎన్.సి.సి, ఎన్.ఎస్.ఎస్ విభాగాలు విద్యార్థులలో మానసిక, శారీరక దృఢత్వాన్ని మెరుగు పరుచుకోవడానికి ఉపకరి స్తాయని విద్యార్థులకు వివరించారు. జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవడానికి ఉపయో గపడతాయని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదం డ్రులు, సిబ్బంది పాల్గొన్నారు.

## దేగల ప్రభాకర్‌ను కలిసిన ఆకుపాటి



పామూరు, మేజర్‌న్యూస్: పామూరు పట్టణానికి చెందిన రెండవ ప్రాదేశిక ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్ విజయవాడలో ఏపీ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దేగల ప్రభాకర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. మదన వేణుగోపాలస్వామి చిత్రపటాన్ని అందజేశారు. పట్టణ అభివృద్ధి, పరిశ్రమల స్థాపన, యువతకు ఉపాధి అవకాశాలపై వినతిపత్రం అందజేశారు.పామూరు అభివృద్ధికి పరిశ్రమలే ప్రాణం. యువత వలసలు మానాలంటే ప్రాధాన్య ప్రణాళికలు అవసరం అని ఆకుపాటి కోరారు. దేగల ప్రభాకర్ సానుకూలంగా స్పందించి, అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని ఆకుపాటి వెంకటేష్ తెలిపారు.

# సింగిల్ విండో పగ్గాలు ఉప్పలపాటి చేతికి



పామూరు, మేజర్‌న్యూస్: పామూరు సింగిల్ విండో వ్యవస్థలో కీలక నియామకాలు చోటు చేసుకున్నాయి. తెలుగుదేశం పార్టీ తరఫున ఉప్పలపాటి హరిబాబు సింగిల్ విండో చైర్మన్‌గా, జనసేన నేత వై.రహిముల్లా, భాజపాకి చెందిన కొండిశెట్టి వెంకట రమణయ్య సభ్యులుగా నియమితులయ్యారు. ఈ నియామకాల వెనుక కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి నిర్ణయాత్మక భూమిక ప్రధానంగా నిలిచింది. మూడు పార్టీలకు న్యాయం జరుగజేసే విధంగా నూతన ప్రతినిధులను ఎంపిక చేసి, సమతుల్య పాలనకు మార్గం సుగమం చేశారు. ఈ సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, పట్టణ టీడీపీ అధ్యక్షుడు సయ్యద్ అమీర్ బాబు శుభాకాంక్షలు తెలియజేశారు.

## మురళీమోహన్‌ను సత్కరించిన ఉపాధ్యాయులు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మనం ఫౌండేషన్ దక్షిణ భారతదేశంలో వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించి వారికి ఇచ్చే హైదరాబాదులో భారత పద్మ ప్రతిభ అవార్డు అందుకున్న సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు గుర్రం మురళీమోహన్ పాఠశాల హెచ్ఎం కర్ర అరుణ కుమారి ఆధ్వర్యంలో సత్కరించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ" కృష్ణానది వరదల సమయంలో లంక గ్రామాల్లో ఉన్న విద్యార్థిని విద్యార్థులకు స్టడీస్ పోవడం తరుపున చేసిన సేవలు అభినందనీయమని, పాత గ్రంథాలయ మిత్రుల సంఘం స్థాపించి గ్రంథాలయంలో నిరుద్యోగుల కోసం చేసిన సేవ లు మరువలేనివని,అవార్డ్ రావడం అభినందనీయం అని అన్నారు.సిబ్బంది నక్క వెంకటేశ్వర్లు,కె శివరామకృష్ణకే కుటుంబరావు,ఎస్టేట్ బాబు,శ్రీనివాస రావు, శైలజ ఆశలత, వెంకటస్వామి,విజయలక్ష్మి,బేబీ, రాణి,కిషోర్ తదితరులు న్నారు.

## వాహనాలకు ధ్రువీకరణ పత్రాలు ఉండాలి : ఎస్సై



పిట్లలవానిపాలెం మేజర్‌న్యూస్: మండల పరిధిలోని రెడ్డిపాలెం టోల్ ప్లాజా సెంటర్ నందు వాహనాలను తనిఖీ చేసిన చందోలు ఎస్సై వెంకట శివకుమార్ వాహనాలకు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలన్నారు. ఆటోలో ప్రయాణించేటప్పుడు ఎక్కువ మందిని ఎక్కించరాదని ప్రభుత్వ నిబంధనలు విరుద్ధంగా చేస్తే ఎంతటి వారి పైన అయినా చర్యలు తీసుకుంటామని ఆటో డ్రైవర్లకు తెలియజేశారు.

## గోలమారి వెంకటేశ్వరరెడ్డిని పరామర్శించిన అన్నా



మార్కాపురం, మేజర్‌న్యూస్: నరసరావుపేటలోని సంధ్యాల హాస్పిటల్ నందు మార్కాపురం పట్టణం తూర్పువీధికి చెందిన గోలమారి వెంకటేశ్వరరెడ్డి అనారోగ్యంతో బాధపడు తుండగా విషయాన్ని గిద్దలూరు మాజి శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్సీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు తెలుసుకుని వెంకటేశ్వరరెడ్డిని పరామర్శించి,డాక్టర్లకు మెరుగైన వైద్యం అందించాలని కోరడం జరిగింది.

## వైయస్సార్ విగ్రహం తీసివేయడంపై ధర్నా



పెద్దారవీడు, మేజర్‌న్యూస్: మండలంలోని హనుమాన్ జంక్షన్ కుంటలో రోడ్డుపై ఉన్న వైయస్సార్ విగ్రహం తీసివేయడాన్ని నిరసిస్తూ మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాల యం ఎదుట మండల వైసీపీ నేతలు ధర్నా నిర్వహించారు. అనంతరం సబ్ కలెక్టర్ వెంకట్ త్రివిగాత్ కు వినతి పత్రాన్ని అందజేశారు. సానుకూలంగా స్పందించడం జరిగింది. అనంతరం మీడియాతో మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దారవీడు మండలం వైసీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# పేద విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు కూటమి కృషి



**పేద విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు కూటమి కృషి**
**రూ. 143 కోట్లతో గురుకులాలు, సంక్షేమ వసతిగృహాలకు మరమ్మతులు**
**రూ. 100 కోట్లు పీఎం అజయ్, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో కొత్త హాస్టళ్ల నిర్మాణం**
**విద్యార్థులకు నాణ్యమైన బియ్యంతో భోజన వసతి**
**రాష్ట్రంలో ఐఐటీ, నీట్ ఉచిత కోచింగ్ సెంటర్లు పదికి పెంచాం**
**గురుకుల విద్యార్థులకు ఐఐటీ, నీట్ లాంగ్‌టర్మ్ ఉచిత కోచింగ్**
**సాంత్వన పథకంతో రూ.3 లక్షల ఆర్థికసాయం**
**కురిచేడు అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఆకస్మిక తనిఖీ**
**పొదిలి ఎస్సీ బాయ్స్, గర్ల్స్ హాస్టళ్లలో నిర్మాణ పనులు పరిశీలించిన మంత్రి స్వామి**



కురిచేడు, పొదిలి, మేజర్‌న్యూస్: పేద విద్యార్థుల బంగారు భవిష్యత్ కోసం కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. సోమవారం నాడు ప్రకాశం జిల్లా కురిచేడులో డా.బి.ఆర్ అంబేద్కర్ బాలుర గురుకుల పాఠశాలలో మంత్రి స్వామి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణమంతా తిరిగి పరిసరాలు, మరుగుదొడ్లు పరిశీలించారు. పాఠశాలలో పారిశుధ్యాన్ని మెరుగుపరచాలని మంత్రి సిబ్బందికి ఆదేశించారు. విద్యార్థులతో మాట్లాడి పాఠశాలలో సౌకర్యాలు, సమస్యలు మంత్రి అడిగి తెలుసుకున్నారు. అనంతరం పొదిలిలో ఎస్సీ బాయ్స్, గర్ల్స్ హాస్టళ్లలో మరమ్మత్తు పనులను మంత్రి స్వామి పరిశీలించారు. ఈ సంధర్భంగా అక్కడున్న విద్యార్థుల తల్లితండ్రులతో మాట్లాడిన మంత్రి విద్య ఆవశ్యకతను వారికి వివరించారు. అనంతరం మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మీడియాతో మాట్లాడుతూ... విద్యార్థులకు కావాల్సిన అన్ని సౌకర్యాలు కూటమి ప్రభుత్వం కల్పిస్తోంది. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రూ. 143 కోట్లతో గురుకులాలు, సంక్షేమ వసతి గృహాలకు మరమ్మతులు చేస్తున్నాం. పొదిలి ఎస్సీ బాయ్స్ హాస్టల్ లో 90 శాతం, బాలికల హాస్టల్ లో 70 శాతం మరమ్మత్తు పనులు పూర్తయ్యాయి. విద్యార్థులకు నాణ్యమైన బియ్యంతో భోజనం పెడుతున్నాం. రాష్ట్రంలో ఐఐటీ, నీట్ ఉచిత కోచింగ్ సెంటర్లు 10 కి పెంచాం. ఐఐటీ, నీట్‌లో అతికొద్ది మార్కులతో సీట్లు పొందలేక పోయిన 80 మంది విద్యార్థులకు లాంగ్ టర్మ్ కోచింగ్ ఇవ్వనున్నాం. ఏదైనా అనారోగ్యంతో మరణించిన విద్యార్థుల కుటుంబాలకు అండగా ఉండేందుకు సాంత్వన పథకంతో రూ.3 లక్షల సాయం అందిస్తున్నాం. త్వరలో 11 రకాల వస్తువులతో గురుకులాలు, వసతి గృహాల విద్యార్థులకు కాస్మోటిక్స్ కిట్స్ అందజేస్తాం. విద్యార్థులకు కూటమి ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తోంది. పేద విద్యార్థులు సమాజంలో గొప్ప స్థాయికి ఎదగాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యమని మంత్రి స్వామి అన్నారు.

## సన్న, చిన్నకారు రైతులకు తొలి ప్రాధాన్యత

సోమవారం నుంచి కొత్త కొనుగోలు విధానం
20 క్వింటాళ్ల లోపు ఉత్పత్తులు ముందుగా కొనుగోలు
మరిన్ని నూతన కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు: ఎమ్మెల్యే ఏలూరి




పర్చూరు, మేజర్‌న్యూస్: బర్లీ పొగాకు కొనుగోలులో సన్న చిన్న కారు రైతులకు తొలి ప్రాధాన్యత ఇస్తామని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. గుంటూరు జిల్లా లాం మండలంలోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో సమావేశ మందిరంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వ్యవసాయ ప్రత్యేక కార్యదర్శి, ఇతర ప్రభుత్వ ఉన్నతాధికారులు, రైతులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ ప్రతి రైతు పొగాకు కొనుగోలు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. పొగాకు కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేసేందుకు గొడన్లు సామర్థ్యాన్ని పరిశీలిస్తున్నామన్నారు. మరిన్ని నూతన కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతం చిన్న సన్న కారు రైతులకు ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతన కొనుగోలు చేసేలా ఆదేశాలు జారీ చేశామన్నారు. కంపెనీలు సైతం కొనుగోలు చేసేలా ఒత్తిడి తీసుకురావాలన్నారు. 20 క్వింటాళ్ల లోపు రైతులకు తొలి ప్రాధాన్యత ఇచ్చి తర్వాత 20 క్వింటాళ్ల సరకు పై బడి వున్న రైతుల కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. పెద్ద రైతులకు కూడా సమాంతరంగా తేదీలను ఖరారు చేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో గోడౌనులు నిండుకున్న పరిస్థితులలో రైతులు అనవసర భయాలకు గురికావద్దని ప్రభుత్వమే పూర్తి రవాణాను భరించి స్థానికంగా కొత్త గోడౌన్లకు పొగాకు సరుకును చేరుస్తుందని తెలిపారు. సన్న చిన్నకారు రైతులకు కొనుగోలులో అత్యంత ప్రాధాన్యం ఇచ్చే విధంగా ప్రభుత్వం సోమవారం నుండి ఒకటి నుండి ఇరవై క్వింటాళ్ల పొగాకు ఉత్పత్తి వరకు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా కొనుగోలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గొట్టిపాటి రవికుమార్ ఇంధన శాఖ మంత్రి వర్చువల్‌గా పాల్గొనగా శాసన సభ్యులు పత్తిపాటి పుల్లారావు, రామాంజనేయులు పాల్గొన్నారు. వ్యవసాయ ప్రత్యేక కార్యదర్శి రాజశేఖర్ ఐఏఎస్, వ్యవసాయ సంచాలకులు డిల్లీరావు ఐఏఎస్ మార్కెటింగ్ కమిషనర్ సునీత, పొగాకు బోర్డు కార్యదర్శి, పల్నాడు జిల్లా కలెక్టర్, ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టర్‌లు, ఇతర అధికారులు రైతులు పాల్గొన్నారు.



## కూటమితోనే రాష్ట్రంలో అభివృద్ధి: ఎమ్మెల్యే ఉగ్ర

కనిగిరి, మేజర్ న్యూస్: రాష్ట్రంలో అభివృద్ధి కూటమి ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని కాశిరెడ్డి కాలనీలో ఎమ్యెల్యే సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం సోమవారం నిర్వ హించారు. అనంతరం ఇం టింటికి తిరుగుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సం క్షేమ పథకాలు ముద్రించిన కరపత్రాలను ఎమ్యెల్యే ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్యెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేసిన కొద్ది నెలల్లోనే అద్వాన్నంగా ఉన్న రోడ్లకు మరమ్మతులు, సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మించినట్లు చెప్పారు. మున్సిపాలిటీలో మౌలిక వసతులు కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. తాగునీరు శాశ్వత పరిష్కారానికి కృషి



చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపి అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులురెడ్డి, యువత అధ్యక్షులు షేక్ ఫిరోజ్ ఉన్నారు.

## త్వరలోనే అర్హులైన వితంతువులకు పింఛన్లు

**అన్ని వర్గాల వారి అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం**
**ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికి హామీలను అమలు చేస్తున్నాం**
**ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్**

అద్దంకి, మేజర్‌న్యూస్: పేద ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యం లోని కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. సోమవారం అద్దంకి నియోజకవర్గంలో ఆయన పర్యటించారు. బల్లికురవ మండలం ముక్తేశ్వరంలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన ఏడాది కాలంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ క్రమంలో మాట్లాడిన మంత్రి గొట్టిపాటి రవికుమార్ రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో జీవించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అహర్నిశలు కష్టపడుతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రజల ఆరోగ్యాల విషయంలో కూటమి ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందని స్పష్టం చేశారు. త్వరలోనే అర్హులైన వితంతువులకు కొత్త పింఛన్లను అందిస్తామని మంత్రి తెలిపారు. తల్లికి వందనం నిధులు తల్లుల ఖాతాల్లో జమ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసమే తల్లికి వందనం పథకాన్ని మంత్రి నారా లోకేశ్ అమలు చేశారని కొనియాడారు. ఈ నెలాఖరులోగా నియోజకవర్గం పరిధిలో కొంతమంది పాఠశాల విద్యార్థులకు మూడో విడత కింద సైకిళ్లను అందజేయనున్నట్లు గొట్టిపాటి పేర్కొన్నారు. ముక్తేశ్వరం గ్రామంలో రూ. 10 లక్షలతో నూతనంగా నిర్మించిన అంతర్గత సీసీ రోడ్లను మంత్రి రవికుమార్ ప్రారంభించారు. ఇటీవల బల్లికురవ మండలం చెన్నుపల్లి గ్రామం నుండి వైదన వరకు నూతనంగా రూ. 3.7 కోట్లతో నిర్మించిన బీటీ రోడ్డును ప్రారంభించారు. అస్తవ్యస్త రహదారి కారణంగా బస్సు సర్వీసులకు నోచుకోని ముక్తేశ్వరం గ్రామస్తుల కోరిక మేరకు త్వరలోనే గ్రామానికి బస్సు సర్వీసులను ప్రారంభిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.





# వంటావార్పు నిర్వహించిన మున్సిపల్ కార్మికులు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెను ఉధృతం చేస్తామన్నారు మున్సిపల్ ఇంజనీర్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే ఉమామహేశ్వరరావు. స్థానిక పురపాలక కార్యాలయం వద్ద సోమవారం రెండవ రోజు నిరసన కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు వంటావార్పు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సిఐటియు అనుబంధ సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల డిమాండ్లు పరిష్కరించాలని స్వయంగా ముఖ్యమంత్రిని రెండు పర్యాయాలు కలిశామన్నారు మంత్రులను అధికారులను లెక్కలేనన్ని సార్లు సమస్యలు పరిష్కరించాలని కోరామన్నారు వారిలో ఏ రకమైన స్పందన లేకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు సమ్మెబాట పట్టాల్సి వచ్చిందని తెలిపారు. జీతాలు పెంచే విషయంలో అదిగో ఇదిగో అంటున్నారని పరిష్కరించిన దాఖలాలు లేవని ఆప్కాస్ విధానాన్ని ప్రమాదంలో పడేశారని ఆప్కాస్ ఉంచాలా లేదా అని ప్రభుత్వం మీమాంసలో పడింది. రెండు నెలల క్రితమే ప్రభుత్వానికి సమ్మె నోటీస్ ఇచ్చామని మున్సిపల్ శాఖ మంత్రి సానుభూతి మాటలు చెప్పారని కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా ఉందని త్వరలో ముఖ్యమంత్రి ప్రకటన చేస్తారని తెలిపారు అన్నారు. ఎన్నికల ముందర రూ.20,000 జీతాలు ఉన్న ప్రతి కార్మికుడికి సంక్షేమ పథకాలు అమలు చేస్తామని వాగ్దానం చేశారని తెలిపారు. ఇచ్చిన హామీని అడుగుతున్నామన్నారు. జీవో నెంబర్ 36 లో ఆదాయం ఇస్తామని మొండి చేయించారన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్ మజుందర్, కే శరత్, భాస్కరరావు నాగేశ్వరరావు తిరుమలరెడ్డి మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు మురళి నాని రత్నం అంకమరావు హరిబాబు ప్రమీల ఏసమ్మ తదితరులు పాల్గొన్నారు.



## పిజిఆర్ఎస్ నిర్వహించిన డిఆర్ఓ గంగాధర్ గౌడ్

సూర్య ప్రతినిధి బాపట్ల: బాధితులైన ప్రజలకు తక్షణమే న్యాయం జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్ తెలిపారు. పీజీఆర్ఎస్ కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్లో జరిగింది. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితులైన ప్రజలు వినతి పత్రాల ద్వారా తమ సమస్యలను అధికారులకు విన్నవించారు. పరిష్కరించి, న్యాయం చేయాలని అభ్యర్థించారు. పి జి ఆర్ ఎస్ లో నమోదయ్యే అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, పరిష్కరించాలని డిఆర్ఓ చెప్పారు. రెవెన్యూ సమస్యలు పరిష్కారానికి అధికారులు నిబద్ధతతో పనిచేయాలన్నారు. బాధితులను కార్యాలయాల చుట్టూ తిప్పించుకోవడం మంచి పద్ధతి కాదని సూచించారు. సమస్య పరిష్కారం అయిన విషయాన్ని లిఖిత పూర్వకంగా తెలుగులో ధ్రువీకరణ పత్రాన్ని ఫిర్యాదుదారులకు అందించాలన్నారు. ప్రభుత్వం సూచించిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని ఆయన పలు సూచనలు చేశారు. డి ఆర్ డి ఎ పి డి శ్రీనివాసరావు, వ్యవసాయ శాఖ అధికారి రామకృష్ణ, ఉప కలెక్టర్ నాగిరెడ్డి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జమ్ములపాలెంలో ఇంటిగ్రేటెడ్ హెల్త్ క్యాంపెయిన్



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సొసైటీ ఆదేశానుసారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ ఇంటిగ్రేటెడ్ ఫర్ హెచ్ఐవి ఎయిడ్స్ (దిశా) సిబ్బంది బాపట్ల మండలంలోని జమ్ములపాలెం గ్రామంలో 104 వైద్య బృందం సమన్వయంతో సమగ్ర ఆరోగ్య ప్రచార కార్యక్రమం నిర్వహించారు. సహకార ప్రయత్నం ముందస్తు గుర్తింపును ప్రోత్సహించడం అవగాహన పెంచడం సమాజంలో ఆరోగ్య విస్తరణ బలోపేతం చేయడం లక్ష్యంగా సాధారణ ప్రజలకు దుర్బలమైన జనాభా కు 20 మంది వరకు హెచ్ఐవి హెపటైటిస్ బి, సి పరీక్షలు నిర్వహించి సుఖ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ వెంకటేష్, గబ్బర్ సింగ్, డి ఎస్ ఆర్ సి కౌన్సిలర్ హేమలత, పి పి టి సి టి ల్యాబ్ టెక్నీషియన్, గ్రామసిరి టిబి సిబ్బంది, ఎన్జీవో సిబ్బంది, ఎం ఎల్ హెచ్ పి, ఎన్ ఎం, ఆశా వర్కర్స్ పాల్గొన్నారు.

## అగ్నిబాధితులకు ఫ్రెండ్స్ యూత్ చేయూత



కర్లపాలెం, మేజర్‌న్యూస్: అగ్నిప్రమాద బాధితులు,ఆపదలో ఉన్నవారికి ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ అండగా నిలబడుతుందని ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు బండ్రెడ్డి గోపి అన్నారు. కర్లపాలెం మండలం సమ్మెటవారి పాలెం పంచాయతీలో సమ్మెట శ్రీనివాసరెడ్డికి చెందిన ఇల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో పూర్తిగా కాలిపోయి బాధితులు రోడ్డుపై ఉండడంతో ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో రూ.5000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బండ్రెడ్డి గోపి మాట్లాడుతూ తాము అందించే సహాయం చిన్నదైనా కష్టకాలంలో ఉన్న బాధిత కుటుంబానికి కొంత ఊరట నిస్తుందని తమ సభ్యుల సహాయ సహకారాలతో ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. కష్టాల్లో ఉన్న వారికి సహాయం అందించడం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఉన్న బాధితులకు పలువురు దాతలు ముందుకు వచ్చి సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు,కోశాధికారి జోగి సువర్ణ రాజు,మద్దిబోయిన గోపి, నందిపాటి శ్రీరాం సునీల్, బండ్రెడ్డి అకమ్మరావు,యాసం రాజా రమేష్,విన్నకోట శ్రీనివాసరావు,తన్నీరు గోపి తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత నోటు పుస్తకాలు పంపిణీ

మార్టూరు, మేజర్‌న్యూస్: గత 22 సంవత్సరాలుగా పర్చూరు నియోజకవర్గంలోని పలు గ్రామాలలో గవర్నమెంట్ స్కూలు పిల్లలకు ప్రతి సంవత్సరము ఉచిత నోట్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న చిమటా వెంకటేశ్వర్లు సోమవారం మార్టూరు పంచాయతీ ఆఫీస్ పక్కనగల గవర్నమెంట్ స్కూల్ లోని 150 మంది విద్యార్థినీ విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. చిన్న సామాన్య రైతు కుటుంబంలో పుట్టి తనకు చదువు లేనందు వల్ల అందరూ చదువుకోవాలని సదుద్దేశంతో ప్రతి సంవత్సరము ఈ నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమం చేపట్టానని నాకు సహాయ సహకారాలు అందిస్తున్న అమ్మ ఆశ్రమం గుంటుపల్లి చందు అడ్డగడ్డ శ్రీనివాసరావు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నన్ను భాగస్వామ్యం చేసినందుకు వెంకటేశ్వర్లుకి చందు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు సూర్యప్రకాశరావు, ఇర్షాద్దుహా, కవిత పాల్గొన్నారు.

## హెల్పింగ్ హ్యాండ్స్ చేయూత అభినందనీయం



మార్టూరు, మేజర్‌న్యూస్: తల్లి తండ్రిని కోల్పోయిన 38 సం వయసు గల జంగ్రాజుపల్లి మరియదాస్ అనే సోదరునికి హెల్పింగ్ హాండ్స్ తరఫున రూ.5వేలు ఆర్థిక సహాయం మరియు 25 కిలోల బియ్యం బస్తాను సదరు గ్రామ పెద్దల సమక్షంలో మరియు కార్యకర్తలు కలిసి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు పఠాన్ ఖాదర్ వలి, ఉపాధ్యక్షులు కేబుల్ బాషా, ప్రధాన కార్యదర్శి పుట్టా అయ్యప్ప స్వామి, ప్రెస్ రిపోర్టర్ బెన్ని బాబు, స్థానికులు వి.అంజిరెడ్డి, స్థానిక ప్రాంత మహిళలు పాల్గొని కార్యక్రమం జయప్రదం చేశారు.

## ప్రభుత్వ పాఠశాలకు విద్యా సామాగ్రి పంపిణీ




ఉలవపాడు, మేజర్‌న్యూస్: మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సింగరాయకొండ శాఖ వారి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠ శాలల విద్యార్థులకు విద్యాసామాగ్రి పంపిణీ కార్యక్రమంలో భాగంగా కరేడు పంచాయతీ పరిధిలో పెద్దపల్లెపాలెం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పలకలు, పెన్సిల్లు, టిఎల్ఎం సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ గుంటక రామలక్ష్మమ్మ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తుందని, ఇందులో భాగంగానే తమ పరిధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు విద్యాపరమైన సహ కారం అందించుటకు మానవత స్వచ్ఛంద సంస్థ తమ వంతుగా కృషి చేస్తుందన్నారు.విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ఉపాధ్యాయులకు సహకారం అందించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన హైకోర్టు న్యాయవాది పంతగాని వెంకటేశ్వర్లు విద్యార్థుల తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ ఫస్ట్ జనరేషన్లో విద్యను అందుకోవటంలో విఫలమైనని, సెకండ్ జనరేషన్లో మాత్రం తప్పనిసరిగా తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించి మంచి భవిష్యత్తును అందించాలన్నారు. ఉచిత నిర్బంధ విద్య హక్కు చట్టం వినియోగించుకొని ప్రభుత్వం అందించు విద్యాపరమైన అవకాశాలను అందుకోవాలన్నారు.

## ప్రధానోపాధ్యాయురాలిపై విచారణ జరిపి చర్యలు తీసుకోండి



మార్కాపురం, మేజర్‌న్యూస్: విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న మెను సక్రమంగా అమలు చేయని మార్కాపురం జడ్పి బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకువాలని పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ నాగూర్ ఖాన్ ఆరోపించారు. స్థానిక బాలికల ఉన్నత పాఠశాలను సోమవారం విద్యా కమిటీ చైర్మన్ పాఠశాలను సందర్శించి రికార్డు లు పరిశీలించారు. 802 మందికి మధ్యాహ్న భోజనం వండటానికి 120 కిలోల బియ్యం ఇవ్వాలని కేవలం 70 కిలోల బియ్యం మాత్రమే ఇచ్చారని తెలిపారు. గుడ్లు కూడా 450 మాత్రమే ఇచ్చారని తెలిపారు. రికార్డులు పరిశీలిస్తే 120 కిలోల బియ్యం, 450 గుడ్లు ఇచ్చినట్లు రికార్డులో రాశారని తెలిపారు. తన ముందే రికార్డులు తారుమారు చేసినట్లు వెల్లడించారు. పాఠశాలలో ఆర్ఓ ప్లాంట్ పనిచేయడం లేదు. దీంతో విద్యార్థులు పాచిపట్టిన వాటర్ ట్యాంక్ నీళ్ళు తాగి వ్యాధులకు గురవుతున్నారు అని తెలిపారు. పదవతరగతి పాసైన విద్యార్థులు నుంచి 500 రూపాయలు బలవంతంగా వసూలు చేసింది అని తెలిపారు. బియ్యం, గుడ్లు బయట అమ్ముకుంటూ విద్యార్థుల కడుపు కొట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ ప్రధానోపాధ్యాయురాలుపై అధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకొని విద్యార్థులకు సక్రమంగా ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం భోజన వసతి కల్పించాలని తెలిపారు.

## ప్రజలందరికీ సంక్షేమ పథకాలు



కర్లపాలెం, మేజర్ న్యూస్.ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని బూత్ సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాల గురించి వివరిస్తూ పథకాలు వస్తున్నాయా లేదా అంటూ అడుగుతూ కరపత్రంను ఎట్రావారిపాలెం బూత్ కన్వీనర్లు చీరాల శ్రీనివాసరెడ్డి ,ఎట్రా నాగిరెడ్డి తదితరులు అందజేశారు.

## వినయ్ కుమార్‌ను కలసిన అయ్యప్ప సేవా సమితి



పామూరు, మేజర్‌న్యూస్: శ్రీ కుమ్మర శాలివాహన సంఘం అధ్యక్షుడు గురజాల శ్రీనివాసులు ప్రజాపతి సోమవారం ఆర్మూర్‌లో జరిగిన ముఖ్య సమావేశంలో పాల్గొని అయ్యప్ప ఆలయ నిర్మాణ నిధుల కోసం తన వినతిని అధికారికంగా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డిను కలిసిన వివరించారు. కేవలం భక్తి కేంద్రం కాదు ప్రజల విశ్వాసానికి బలమైన ప్రతీక ప్రభుత్వం అవసరమైన నిధులు వెంటనే మంజూరు చేయాలి అంటూ అయ్యప్ప సేవా సమితి సభ్యులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సమితి సీనియర్ నాయకుడు గురజాల శ్రీనివాసులు ప్రజాపతి, అధ్యక్షుడు అల్లరి సక్కరి రెడ్డి, ఉపాధ్యక్షుడు ఎం.ముత్యం, కోశాధికారి మాద మల్లేష్, కార్యదర్శి వినయ్, సభ్యులు సాయి బాబా, శ్రావణుకుమార్ (బబ్బు) మల్లేష్ గౌడ్, కాష్ శ్రీకాంత్, గణేష్ రెడ్డి, జశ్వంత్ పాల్గొన్నారు.



## పాఠశాలకు బెంచీలు టీవీ బహికరణ

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం పెసలంక పల్లిపాలెం గ్రామంలోని పాఠశాలకు 67 వేల రూపాయలు విలువ కలిగిన బెంచీలు స్మార్ట్ టీవీలు అంబేద్కర్ యూత్ మరియు గ్రామ పెద్దలు సమకూర్చారు.రూ 50, 000 విలువ గల విద్యార్థులు కూర్చొనే 8 బెంచిలు,రూ.17,000 ల విలువ గల స్మార్ట్ టెలివిజన్ను విద్యార్థుల సౌకర్యార్థం పెసర్లంక అంబేద్కర్ యూత్,గ్రామ పెద్దల సహకారంతో వితరణ ఇచ్చినారు.మండల విద్యా శాఖాధికారి పాఠశాలకు వితరణ ఇచ్చిన బెంచిలు,ఎంఈఓ నీలం దేవరాజు టెలివిజన్ ఆవిష్కరించారు. మండల విద్యారికారి మాట్లాడుకు వితరం ఇచ్చి విద్యార్థులకు సౌకర్యాలు కల్పించడం శుభపరిగామంగా తెలుతూ,గ్రామస్తులు ప్రభుత్వ పాఠశాలలో తమ పల్లలను చేర్చి పాఠశాల బలోపేతం కావడానికి సహకరించవలసిన కోరియున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యా యులు యం. వెంకటేశ్వరరావు, గ్రామ పెద్దలు, అంబేద్కర్ యూత్ పాల్గొన్నారు.

## వెలుగు గ్రామైఖ్య సంఘాల ప్రతినిధులకు శిక్షణ



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: స్థానిక వెలుగు కార్యాలయంలో కనిగిరి, సిఎస్‌పురం, పామూరు మూడు మండలాలకు చెందిన వెలుగు సిబ్బందికి గ్రామైఖ్య సంఘాల ప్రతినిధులకు రెండురోజుల శిక్షణా కార్యక్రమం సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో పొదుపు మహిళా సంఘాల బలోపేతానికి తీసుకోవలసిన మెళకువలు అదేవిధంగా బ్యాంకుకు సంభందించిన లావాదేవీలు నమోదు చేయవలసిన పద్ధతి రికార్డుల నిర్వాహణ తదితర అంశాలపై రాష్ట్ర సీఆర్పీలు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వెలుగు సిబ్బంది, గ్రామైఖ్య సంఘాల ప్రతినిధులు గ్రామాల్లో పొదుపు మహిళలకు బ్యాంకు లావాదేవీలు ఋణాలు చెల్లింపు తదితర విషయాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీఆర్పీలు పి.మోబీనా, జి.ఈశ్వరి, ఎలక్ట్రానిక్ మాస్టర్ ట్రైనర్స్, వెలుగు ఎపియంలు యం.లక్ష్మీనారాయణ, జి.విద్యాసాగర్, అశోక్, మూడు మండలాల వెలుగు సిబ్బంది, మండల గ్రామైఖ్య సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆదర్శ వైద్యుడు శ్రీకాంత్ మార్తాండ



బాపట్ల మేజర్ న్యూస్: ప్రాణాలు కాపాడే ప్రత్యక్ష దైవం డాక్టర్ రోగికి వైద్యునికి ప్రత్యేకమైన అనుబంధం వైద్య వృత్తిపై మక్కువతో వైద్య సేవలు మనిషి జీవన గమ్యంలో ఎన్ని రంగాలను ఎంచుకున్న అన్నిట్లోని భిన్నమైనది వైద్య వృత్తి ఇది ఒక బాధ్యత ధనం పేరు ప్రఖ్యాతలు కాదు తను నమ్మి వచ్చిన రోగి ఆరోగ్యం మొదలుకొని ప్రాణం నిలబెట్టే రోజు వారి కళ్ళల్లో కనిపించే నిజమైన కృతజ్ఞత భావం వైద్యులకు నిజమైన సంతృప్తి వైద్యులు అంటే ప్రజలకు ఒక నమ్మకం విశ్వాసం ప్రాణాలు పోసే దేవుడు వైద్యుడు రోగి మధ్య ఉన్న బలమైన బంధం ఉంటుంది వైద్యులు అంటే ఒక నమ్మకం అలాంటి నమ్మకమే డాక్టర్ శ్రీకాంత్ మార్తాండం ఎంబిబిఎస్ జనరల్, లాప్రోస్కోపిక్ సర్జన్ ,ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, మంగళగిరి, గుంటూరు డిస్ట్రిక్ట్ ,ఆంధ్ర ప్రదేశ్ వారి సౌజన్యంతో ఎన్నో వేల మందికి ఎండోస్కోపిక్, లాప్రోస్కోపిక్ ద్వారా ఉచిత, తక్కువ ఫీజులతో ఎంతోమంది రోగులను తన వైద్యంతో నయం చేసి ఎంతో మంది డాక్టర్లకు ఆదర్శంగా నిలిచారు.

## వ్యక్తిత్వ వికాసంపై అవగాహన




కర్లపాలెం, మేజర్ న్యూస్: విద్యార్థులు చదువుకోవాలి, ఆడుకో వాలి, సమాజంలో జరుగుతున్న విషయాలను తెలుసుకొని మంచి వైపు వెళ్లి ఉన్నతులు అవ్వాలని మండల విద్యాశాఖాధికారి విజయశ్రీ అన్నారు కర్లపాలెం మండలం పెదగోల్లపాలెం గ్రామంలో ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహిస్తున్న వ్యక్తిత్వ వికాసంపై అవగాహన కార్యక్రమంను ప్రారంభించారు.ఈ కార్యక్ర మంలో వ్యక్తిత్వ వికాస నిపుణులు బి.సాంబయ్య,కొల్లా శ్రీనివాసరావు, జయం వరబాబు , ప్రధానోపాధ్యాయురాలు సుభాషిణి ,ఉపాధ్యాయులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్ నిర్వహించిన ఎస్పీ



సూర్య ప్రతినిధి బాపట్ల: అర్జీదారులు సమస్యలను నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీస్ అధికా రులను ఆదేశించారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నిర్వహించారు. కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఆస్తి తగాదాలు, స్థల వివాదాలు, ఆర్థిక లావాదేవీల మోసాలు తదితర సమస్యల పరిష్కారానికి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన 68 మంది ఫిర్యాదుదారుల నుంచి అర్జీలను జిల్లా ఎస్పీ స్వీకరించారు. సమస్యలు చట్టప రంగా పరిష్కరి ంచేందుకు తగిన చర్యలు తీసుకుంటామని వారికి భరోసా ఇచ్చారు. ప్రజాసమస్యల పరి ష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చిన అర్జీల ను నిర్ణిత గడువులోగా చట్టపరిధిలో విచారించి పరిష్కరించాలని పోలీస్ అధికారులను ఆదేశి ంచారు. అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించబోమని హెచ్చరించారు. పరిష్కారా నికి తీసుకున్న చర్యలకు సం బంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రదాన కార్యాల యానికి పంపాలని అధికారులను ఆదే శిం చారు. సీసీఎస్ డీఎస్పీ జగదీష్ నాయక్, పిజిఆ ర్ఎస్ సెల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తానా సమన్వయకర్తగా ఏలూరి మాధురీదేవి



సిఎస్ పురం, మేజర్‌న్యూస్: ఉత్తర అమెరికా తెలుగు అసోసియేషన్(తానా) సమన్వ యకర్తగా మండలంలోని పెదగోగులపల్లె గ్రామానికి చెందిన విశ్రాంత వైద్యాధికారి ఏలూరిరాజేంద్ర కుమార్తె ఎన్ఆర్ఐ ఏలూరి మాధురీదేవిని తానా ప్రతినిధులు ఎన్నుకున్నారు.అమెరికాలోని నార్త్ కరోలినా రాష్ట్రం షార్లెట్ నగరంలో స్థిరపడిన మాధురీదేవి సాఫ్ట్ వేర్ ఇంజనీరుగా పనిచేస్తూ తానా కమిటీలో సభ్యురాలుగా సేవలు అందిస్తున్నారు.ఇటీవల తానా ప్రతినిధుల సమావేశంలో మాధురీదేవిని వైద్యసేవల విభాగం సమన్వయకర్తగా ఎన్నుకోగా రెండు సంవత్సరాలు పదవిలో కొనసాగుతారు. ఈసందర్భంగా మాధురీదేవి మాట్లాడుతూ తానా సమన్వయ కర్తగా అమెరికాలో ఉంటున్న తెలుగుప్రజలకు ఆరోగ్యపరమైన జాగ్రత్తలపై అవగాహన కల్పించి తానా అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని అదేవిధంగా రాష్ట్రంలో సమాజసేవ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.ఏలూరిమాధురీదేవి అధ్వర్యంలో గతంలో పలుమార్లు మండలంలో స్వంతఖర్చుతో సేవాకార్యక్రమాలు నిర్వహించి పలువురికి ఆర్థిక సహకారం అందించారు. మాధురీదేవి తానా సమన్వయకర్తగా ఎన్నికవడంపై మండలంలో వివిధ వర్గాల ప్రజలు అభిమానులు సంతోషం వ్యక్తంచేశారు.

## అక్రమ ట్యాప్ కనెక్షన్లు వెంటనే క్రమభద్దికరించుకోవాలి



పొదిలి, మేజర్‌న్యూస్: అక్రమ కులాయి కనెక్షన్లు వెంటనే క్రమబద్ధీకరించుకోవాలని నగర పంచాయతీ కమిషనర్ కేఎల్ నారాయణరెడ్డి అన్నారు. నగర పంచాయతీలో ఉన్న అక్రమ కులాయి కనెక్షన్లు క్రమబద్ధీకరించుకోవాలని పలుమార్లు తెలియజేసినప్పటికీ ఎటువంటి స్పందన రాకపోవడంతో సోమవారం స్థానిక శ్రావణి ఎస్టేట్, దర్శి రోడ్ లో ఆయన అక్రమ కులాయి కనెక్షన్ తొలగించే కార్యక్రమం చేపట్టారు. ఇప్పటికైనా ప్రజలు సాగర్, బుగ్గచలం, డీప్ బోర్ కనెక్షన్ ను వెంటనే క్రమబద్ధీకరించుకోవాలని కోరారు. నగర పంచాయతీ చెల్లించాల్సిన ఇంటి పన్ను, నీటి పన్ను, లైసెన్స్ ఫీజు, కుళాయి కనెక్షన్ల క్రమబద్ధీకరణ ఫీజు వెంటనే చెల్లించాలన్నారు. ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించి నగర పంచాయతీ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ మారుతీ రావు, నగర పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## 'మీకోసం'లో డిఆర్వోకి సుజన్ మాదిగ ఫిర్యాదు



బాపట్ల, మేజర్‌న్యూస్ : చిన్నగంజాం మండలం కడవకుదురు గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ బినామీ కూలీలను ఏర్పరచుకొని రూ 26 లక్షల ఉపాధి నిధులు దిగమింగారని మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ సోమవారం బాపట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజా వేదికలో బాపట్ల జిల్లా రెవిన్యూ అధికారి గంగాధర్ గౌడ్‌ని కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాపట్ల జిల్లా చిన్నగంజాం మండలంలోని కడవకుదురు గ్రామంలో ఉపాధిహామీ పథకంలో అవినీతి, అక్రమాలపై ఆ గ్రామంలో జరిగిన బోగస్ మస్టర్లపై విచారణ జరిపించాలని, దానికి కారకుడైన ఫీల్డ్ అసిస్టెంట్ రామకృష్ణ పై శాఖా పరమైన చర్యలు చేపట్టి క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. దీనికి సహకరించిన మండల ఎపిఓ, టెక్నికల్ అసిస్టెంట్, తదితర అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పిఎస్ రాష్ట్ర నాయకులు గద్దె త్యాగరాజు, కొలకలూరి విజయ్ కుమార్ మాదిగ, వంశీ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.



## షుగర్ ఫ్యాక్టరీలో మొలాసిస్తున్న పరిశీలించిన ఎక్సైజ్ అధికారులు

వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: వేమూరు మండలం జంపని చక్కెర కర్మాగారంలో నిల్వ ఉన్న మొలాసిస్ ట్యాంకును సోమవారం సాయంత్రం ఎక్సైజ్ అధికారులు పరిశీలించారు. రాష్ట్ర ఎక్సైజ్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారుల ఆదేశాల మేరకు జిల్లా ఎక్సైజ్ అధికారి బి వెంకటేశ్వర్లు, ఎక్సైజ్ సీఐ రవి నిల్వ ఉన్న మొలాసిస్ ను పరిశీలించి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మొలాసిస్ను పరిశీల నిమిత్తం ల్యాబ్ కు పంపించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా షుగర్ ఫ్యాక్టరీ అధికారులతో మాట్లాడి పూర్తి వివరాలు అధికారులకు అందజేయడం జరిగిందని ఎక్సైజ్ రవి తెలియజేశారు.

## ప్రకృతి ఉత్పత్తులతో ఆరోగ్యం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: ప్రతి సోమవారం ప్రభుత్వ కార్యాలయాల వద్ద ప్రకృతి వ్యవసాయంలో పండించిన ఉత్పత్తుల స్టాల్ ను ఏర్పాటు చేస్తున్నట్లు డి పి ఎం హుస్సేన్ తెలిపారు. కర్లపాలెం రెవెన్యూ కార్యాలయం వద్ద ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకాలను ఐ సి ఆర్ పి సిబ్బంది చేపట్టారు. ఈ సందర్భంగా హుస్సేన్ మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో ప్రకృతి వ్యవసాయంలో పండించిన కూరగాయలు, ఆకుకూరలు, చిరు ధాన్యాలను వాడి ఆరోగ్యంను పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డి పి ఎం మోహన్, ఎన్ ఎఫ్ ఏ లక్ష్మీ ప్రసన్న ,యమ్ టి గండి శ్రీకాంత్,సత్యనారాయణ, శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.


## ఎరువుల షాపులను ఆకస్మికంగా తనిఖీ చేసిన విజిలెన్స్ అధికారులు



పొదిలి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కమిషనర్ ఆదేశాల మేరకు పట్టణంలోని విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల షాపులను సోమవారం మంగళగిరి సహాయ వ్యవసాయ సంచాలకులు , టి శ్రీనివాసులు, విజిలెన్స్ సీఐ షేక్ జిలానిలు ఆకస్మిక తనిఖీలు చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎరువులు, విత్తనాలు, పురుగుమందులను రైతులకి అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డీలర్లను హెచ్చరించారు. రైతులకు కొనుగోలు చేసే ఎరువులు, పురుగు మందులు మరియు విత్తనాలకు తప్పనిసరిగా రసీదులు ఇవ్వాలని ఆదేశించారు.కొనుగోలు అమ్మకాల కు సంబంచిన అన్ని రకాల ఫారంలు అందుబాటులో ఉంచుకొని విత్తనాలు, ఎరువులు,పురుగుమందులు రైతులకి విక్రయించాలని ,అలా చేయని యెడల సంబందించిన దుకాణం లైసెన్ను రద్దు చేస్తామని హెచ్చరించారు .ప్రతి షాపులో ధరల పట్టిక, స్టాక్ బోర్డు రైతులందరికీ కనిపించేలా ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన రేట్ల కంటే ఎక్కువ అమ్మొద్దని హెచ్చరించారు.నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

# స్టేట్ వైడ్ రెడ్‌టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని బండ్ల బాపయ్య డిగ్రీ కాలేజ్ గ్రౌండ్లో అట్టహాసంగా స్టేట్ వైడ్ రెడ్ టెన్నిస్ క్రికెట్ టోర్నమెంటు సోమవారం సాయంత్రం ఐదు గంటలకు ప్రారంభమైంది. ఈ కార్యక్రమం మద్దులూరు మాలకొండయ్య సహకా రంతో కీర్తిపూర్ణ ఆధ్వర్యంలో ప్రారంభించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ముఖ్యఅతిథులుగా చీరాల నియోజకవర్గ శాసనసభ్యులు మాల కొండయ్య హాజరై క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ టోర్నమెంట్లో ప్రతి టీం 1500 రూపాయలు రుసుము చెల్లించి పాల్గొంటారు. మొదటి బహుమతి రూ.50వేలు విరాళ దాత కీర్తి పూర్ణచంద్రరావు (చల్లారెడ్డి పాలెం టిడిపి గ్రామ అధ్యక్షులు రెండో బహుమతి 30 వేల రూపాయలు గొల్లప్రోలు కృష్ణ (వేటపాలెం టిడిపి నాయకులు) మూడో బహుమతి 20వేల రూపాయలు రాధ రతన్ (పందిళ్ళపల్లి) నాలుగో బహుమతి 10వేల రూపాయలు పులి హరికృష్ణ (బాపట్ల జిల్లా జాతీయ బీసీ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ పాపాయిపాలెం) బెస్ట్ సిరీస్‌గా రూ.3వేలు, బెస్ట్ బ్యాట్స్మెన్ రూ.2వేలు, బెస్ట్ బౌలర్ రూ.2వేలు విరాళ దాత దోగుపర్తి బాలకృష్ణ (టిడిపి నాయకులు వేటపాలెం) ట్రోఫీస్ స్పాన్సర్ కర్ణ సూర్య (పందిళ్ళపల్లి) టెన్నిస్ బాల్స్ స్పాన్సర్ ఒరుగంటి శ్రీనివాసరెడ్డి (పందిళ్ళపల్లి) ఈ కార్యక్రమానికి క్రీడాకారులు, గ్రామ ప్రజలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## ఈపురుపాలెంలో గ్రౌండ్ వాటర్ పైప్ లైన్ వర్క్ ప్రారంభం



చీరాల రూరల్, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చీరాల నియోజకవర్గ శాసనసభ్యులు మద్దులూరు మాలకొండయ్య ఆదేశాల మేరకు ఇంటింటికి కుళాయి మంచినీటి సరఫరాలో భాగంగా సోమవారం చీరాల మండలం ఈపురుపాలెం పంచాయతీ సావరపాలెం గ్రామంలో గ్రౌండ్ వాటర్ పైప్లైన్ వర్క్ భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పైప్ లైన్ కోసం వర్క్‌లను చీరాల నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు కొమ్మనబోయిన రజిని చేతుల మీదగా ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఎంసి బోర్డు డైరెక్టర్ కర్నేటి కుమారి, సీనియర్ నాయకులు మద్దిబోయిన వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శి కర్నేటి శ్రీనివాసరావు, యువ తెలుగు నాయకులు కర్నేటి రవీంద్ర, గ్రామ పెద్దలు, కాంట్రాక్టర్ దోలా దిలీప్, వాటర్ పైప్ లైన్ కాంట్రాక్టర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టాలి



చీరాల రూరల్, మేజర్‌న్యూస్: దేశంలో మహిళలపై జరుగుతున్న అత్యాచారా లను వెంటనే అరికట్టాలని జిల్లా అధ్యక్షుడు షేక్ జిలాని డిమాండ్ చేశారు. మధ్యప్రదేశ్ రాష్ట్రంలో ఒక దళిత మహిళపై అత్యాచారం చేసి వివస్త్రను చేసి ఊరేగించిన ఘటనపై దోషులను కఠినంగా శిక్షించాలని సోమవారం చీరాల తహసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జిలాని మాట్లాడుతూ మహిళలపై అత్యాచారాలు జరుగుతున్న సంఘటనలు దేశంలో ప్రతిరోజు ఏదొక రాష్ట్రంలో చోటు చేసుకుంటున్నాయని చెప్పారు. దళితులు, ముస్లిం మైనారిటీ, బీసీ వర్గాలకు చెందిన వారిపై ఈ తరహా దాడులు అధికంగా జరుగుతున్నాయని వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దాడులను అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం తాసిల్దార్ గోపికృష్ణకు వినతిపత్రం చేశారు. కార్యక్రమంలో రహమత్, ఇక్బాల్, రాజు, వసంత్ తదితరులు పాల్గొన్నారు.

## మైలుచర్లలో 'సుపరిపాలనలో తొలి అడుగు'



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి ప్రభుత్వ సుపరిపాలనలో ప్రజాసంక్షేమం వికసించినట్లు మండల టిడిపి నాయకులు దొరతిరపతయ్య నాయకులు అన్నారు. సోమవారం తెలుగుదేశం అధిష్టానం పిలుపుమేరకు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆదేశాల మేరకు మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మన బోయిన వెంగయ్య సూచనలతో మండల టిడిపి సీనియర్ నాయకులు నాగిశెట్టి చినమాలకొండయ్య ఆధ్వర్యంలో టిడిపి నాయకులు దొరతిరపతయ్య సారధ్యంలో సోమవారం మండలంలోని వి.బైలు పంచాయతీ మైలుచర్ల గ్రామంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి తిరిగి సుపరిపాలనలో రాష్ట్రాభివృద్ధి ప్రజాసంక్షేమం ఎన్నికల హామీలు అమలు గురించి కరపత్రాలు అందించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసి సంక్షేమ పథకాలు అమలుచేస్తూ దేశానికి ఆదర్శంగా సుపరిపాలన తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అందిస్తున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన టీడీపీ కుటుంబ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీసు 'మీకోసం'కు 94 ఫిర్యాదులు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రజల నుండి వచ్చే వివిధ రకాల సమస్యల యొక్క ఫిర్యాదులను పరిష్కారించుటయే లక్ష్యం గా ప్రకాశం జిల్లాఎస్పీ ఏఆర్ దామోదర్ ఆధ్వర్యంలో పోలీస్ అధికారులు సోమవారం జిల్లా పోలీస్ కార్యాల యంలో 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం' నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన పిర్యాదుదారులతో పోలీస్ అధికారులు ముఖా ముఖీగా మాట్లాడి వారి ఫిర్యాదుల గురించి వివరంగా అడిగి తెలుసుకుని ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, సత్వరం పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. అందిన ఫిర్యాదుల గురించి సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి త్వరితగతిన చట్ట ప్రకారం విచారణ జరిపి బాధితులకు న్యాయం అందించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్కువగా భూ వివాదాలు, జాబ్ ఫ్రాడ్, కుటుంబ సమస్యలు, చీటింగ్ మరియు ఇతర సమస్యల గురించి ప్రజా పిర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నాగేశ్వర రావు, మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీ రమణ కుమార్, ఎస్సీ, ఎస్టీ సెల్ ఇన్స్పెక్టర్ దుర్గ ప్రసాద్, డిటిసి ఇన్స్పెక్టర్ షమీముల్లా, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్సై జనార్ధన్ రావు, సిబ్బంది పాల్గొన్నారు.

## ముని్సపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించండి




చీమకుర్తి, మేజర్‌న్యూస్: మున్సిపాలిటీలో ఇంజనీరింగ్ వర్కర్స్ జీవో 36 ప్రకారం వేతనాలు చెల్లించాలని గత సమ్మె కాలం ఒప్పందాలు అమలు చేయాలని చీమకుర్తి మున్సి పల్ కార్యాలయం ముందు ఇంజనీరింగ్ కార్మికులు మున్సిపల్ వర్కర్స్ & ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్ర మం చేపట్టారు ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి పల్లాపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ గత నెలరోజుల నుంచి కార్మికులు వేతనాలు పెంచాలని పోరాటాలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం మొండి గా వ్యవహరించడం సరైనది కాదని వెంటనే కార్మికుల వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు లేని యడల కార్మికులతో ఆందోళన ఉధృతం చేస్తామని అన్నారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ కార్మికులు పాల్గొన్నారు.

## బొద్దికూరపాడు నుండి సుదూర ప్రాంతాలకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలి

పొదిలి, మేజర్‌న్యూస్ : తాళ్లూరు మండలం బొద్దికూరపాడు మీదుగా వివిధ సుదూర పట్టణాలకు వెళ్లే ఆర్టీసీ బస్సులను వెంటనే పునరుద్ధించాలని ఆ గ్రామ ప్రజలు కోరుతున్నారు. శుక్రవారం ఆర్టీసీ డిపోలో జరిగిన డయల్ యువర్ డిఎం కార్యక్రమానికి బొద్దికూరపాడు సర్పంచ్ మంద సాంసన్, ఎంపీటీసీ కే బాలకోటయ్య, ఉప సర్పంచ్ పులి ప్రసాద్ రెడ్డి, మువ్వల సుబ్బయ్య, సారెడ్డి శ్రీనివాసరెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయులు సన్నపురెడ్డి అంజిరెడ్డి, పోలిరెడ్డి పద్మావతి, సుబ్బారెడ్డి, టిడిపి నాయకులు పోలంరెడ్డి రమణారెడ్డి, పోలంరెడ్డి వీర నాగిరెడ్డి, సుబ్బారెడ్డి, జి.బాలకృష్ణ, గాజులపల్లి నాగేశ్వరరావు, వనంతపురం తిరుపతయ్యలు సుదూర ప్రాంతాలకు బస్సు సౌకర్యం కల్పించాలని డిపో మేనేజర్ శంకర్రావుకు ఫోన్లో విన్నవించారు. అందుకు స్పందించిన డిఎం ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సుదూర ప్రాంతాలకు బొద్దికూరపాడు నుండి బస్సు సౌకర్యం కల్పిస్తానని హామీ ఇచ్చారు.

## నిరుద్యోగులకు వెంటనే నిరుద్యోగ భృతి అమలు చేయాలి

### – మీకోసంలో ఏఐవైఎఫ్ బృందం వినతి



ఒంగోలు, మేజర్‌న్యూస్: నిరుద్యోగులకు వెంటనే నిరుద్యోగ భృతి అమలు చేయాలని ఏ.ఐ.వై.ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఏ.ఐ.వై.ఎఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమితి పిలుపు మేరకు, సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన తెలియజేశారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏ.ఐ.వై.ఎఫ్ రాష్ట్రఉపాధ్యక్షులు పి.ప్రభాకర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల సమయంలో 'సూపర్ సిక్స్' పథకం ద్వారా నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి నిరుద్యోగ యువతికి నెలకు రూ.3,000 భృతిని వెంటనే చెల్లించాల న్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ శాఖల్లో ఖాళీలను తక్షణమే భర్తీ చేయాలని, యువతకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలపై స్పష్టమైన రోడ్‌మ్యాప్ ప్రకటి ంచాలన్నారు. అమరావతిని ఫ్రీజోన్ కేంద్రంగా అభివృద్ధి చేసి, 26 జిల్లాల యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవై ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి బి. రాంబాబు, ఒంగోలు నగర నాయకులు గోపి, మత్తయ్య, శ్యాంబాబు, సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఒంగోలు మహాసభను చరిత్రలో నిలిపేద్దాం

### – సిపిఐ రాష్ట్ర 28వ మహాసభలను విజయవంతం చేయడమే ప్రతి కార్యకర్త బాధ్యత



పామూరు, మేజర్‌న్యూస్: ఈసారి మహ సభను మాటల్లో కాదు చరిత్రలో నిలిచేలా చేయాలి అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు సయ్యద్ మౌలాలి పిలుపునిచ్చారు. సోమవారం పట్టణం లోని గుజ్జల యల్లమందరెడ్డి సిపిఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన కార్యకర్తలను ఉద్దేశించి మాట్లా డుతూ ఆగస్టు 20నుంచి 25వరకు ఒంగోలులో నిర్వహించనున్న సిపిఐ రాష్ట్ర 28వ మహాసభలు కేవలం పార్టీ కార్యక్రమం మాత్రమే కాదని ఇది ఒక ఉద్యమోత్సవమని పేర్కొన్నారు. ఈ సభ మనసమ్మకాల ఉత్సవం, మన భావజాల బలాన్ని చాటే వేదిక అని మౌలాలి అన్నారు. మహాసభ విజయానికి ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని మండల స్థాయి నుంచి ప్రచారం ముమ్మరం చేయాలని సూచించారు.

## ఘనంగా పీర్లపండుగ ఉత్సవాల ప్రారంభం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మొహర్రం నెలను పురస్కరించుకుని మండలకేంద్రమైన సిఎస్ పురం పట్టణంలో స్థానిక బస్టాండు కూడలివద్ద మసీదు దగ్గర ఆదివారం రాత్రి పీర్లపండుగ ఉత్సవాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా పీర్ల గదులను రంగులతో విద్యుత్ దీపాలతో అలంకరణ చేశారు. ఈ సందర్భంగా పీర్లను వివిధ రకాల వస్త్రాలు రంగురంగుల పూలమాలలతో అలంకరణ చేసి అనంతరం మేళతాళాలు తప్పెట్ల మధ్య ప్రత్యేక ప్రార్ధనలు చేసి పీర్లను నిలిపారు. ఈ సందర్భంగా అగ్నిగుండం వెలిగించి తదుపరి పీర్లను ఎత్తుకుని అగ్నిగుండ ప్రవేశం చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, గ్రామపెద్దలు, గ్రామస్థులు పాల్గొన్నారు.